కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ మంగళవారం 15 అక్టోబర్ 2024
సంపుటి: 14, సంచిక: 194, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

క్యాట్‌ను ఆశ్రయించిన...

## ఆ నలుగురు ఐఏఎస్‌లు

తెలంగాణలోనే కొనసాగించాలని విజ్ఞప్తి



2

## మోడీతో ఆప్ సీఎం భేటీ

సీఎంగా బాధ్యతలు చేపట్టాక
కలిసినట్లు అతిషి వెల్లడి



2

# హెజ్బొల్లా దాడిలో ఇజ్రాయెల్ ఆర్మీ చీఫ్ హతం?

హెజ్బొల్లా మానవ రహిత విమానాల దాడిలో నలుగురు సైనికులు చనిపోయారని, 67 మంది గాయ పడినట్లు ప్రచారం
అమెరికా కామెంటేటర్ జాక్సన్ హింక్లె సైతం ప్రస్తావించడంతో గగ్గోలు
ఇప్పటివరకు ఇజ్రాయెల్‌పై జరిగిన అతిపెద్ద దాడుల్లో హెజ్బొల్లా డ్రోన్లు చేసిన దాడి ఒకటి
ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థను మానవ రహిత విమానం ఎలా తప్పించు కొందో అన్న అంశంపై దర్యాప్తు



**లెబనాన్ అక్టోబర్ 14(నిఘా న్యూస్):** ఏడాదిగా సాగుతున్న హమాస్–ఇజ్రాయెల్ యుద్ధంలో కీలక మలుపు. ఇటీవలి కాలంలో హమాస్ ను వదిలేసి లెబనాన్ ఉగ్ర సంస్థ హెజ్బొల్లాను టార్గెట్ చేసిన ఇజ్రాయెల్‌కు భారీ షాక్ ఎవరూ ఊహించని విధంగా, కనీసం కలలో కూడా తలచుకోని రీతిగా ఇజ్రాయెల్ కు ఎదురుదెబ్బ తగిలింది. అది కూడా ఏకంగా ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐడీఎఫ్) చీఫ్ మృతి చెందినట్లు ప్రచారం జరుగుతోంది. అదే నిజమైతే గనుక తీవ్ర పరిణామాలే ఉంటాయి. అమెరికా నుంచి శ్రీలంక వరకు ప్రపంచంలో ఎన్నో దేశాలకు సైన్యాలు ఉండొచ్చు. కానీ, ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐపీఎఫ్) మాత్రం అత్యంత మేటి అని చెప్పక తప్పదు. చాలా చిన్న దేశానికి చెందినదే అయినా..ఐడీఎఫ్ చూపే తెగువ మామూలు స్థాయిలో ఉండదు. అయితే, తాజాగా ఐడీఎఫ్ చీఫ్ నే హతమార్చింది హెజ్బొల్లా అని అంటున్నారు. ఆ దేశంలోని బిన్యమిన ప్రాంతంలో ఉన్న సైనిక స్థావరమే లక్ష్యంగా హెజ్‌బొల్లా మానవ రహిత విమానాలు చేసిన దాడిలో నలుగురు ఇజ్రాయెల్ సైనికులు చనిపోయారని, దాదాపు 67 మంది గాయపడినట్లు తెలుస్తోంది. అయితే, ఐడీఫ్ అధిపతి, లెఫ్టినెంట్ జనరల్ హెర్జిహలేవి కూడా మృతుల్లో ఉన్నట్లు ప్రచారం మొదలైంది. అమెరికా

..మిగతా 2లో

## ఏపీకి కేంద్రం...
# నిధుల వరద

ఫలితాలను ఇస్తున్న చంద్రబాబు ఢిల్లీ పర్యటనలు

పల్లె పండగలో భాగంగా 4,500 కోట్లతో 30 వేల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వం




- రూ. 988.773 కోట్లు రాష్ట్రంలోని పంచాయతీలకు విడుదల
- రాష్ట్రంలోని 9 జెడ్పీలు, 615 మండల పంచాయతీలు, 12,853 గ్రామ పంచాయతీలకు నిధుల కేటాయింపు
- ఈ నిధులను స్థానిక అవసరాల కోసం వినియోగించుకోవచ్చు
- కానీ జీతాలు లేదా పరిపాలన ఖర్చుల కోసం వినియోగించరాదు
- గ్రామీణ ప్రాంత అభివృద్ధికి కేంద్రం భారీ నిధుల విడుదల



**అమరావతి అక్టోబరు 14 (నిఘా న్యూస్):** ఏపీకి కేంద్రం మరో భారీ శుభవార్త చెప్పింది. సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన రిజల్ట్ కేంద్రం కేటాయింపుల్లో కనిపిస్తోంది. తాజాగా రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంత అభివృద్ధి కోసం కేంద్రం భారీ నిధులను విడుదల చేసింది. మొత్తం రూ. 988.773 కోట్లు రాష్ట్రంలోని పంచాయతీలకు అందించాయి. ఈ నిధులు 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల ప్రకారం కేంద్ర పంచాయతీరాజ్ శాఖ ద్వారా విడుదల చేయబడ్డాయి. అన్‌టైడ్ గ్రాంట్ కింద రూ. 395.5091 కోట్లు, టైడ్ గ్రాంట్ కింద రూ. 593.2639 కోట్ల నిధులకు కేంద్రం ఏపీకి కేటాయించింది. ఈ నిధులు రాష్ట్రంలోని 9 జెడ్పీలు, 615 మండల పంచాయతీలు, 12,853 గ్రామ పంచాయతీలకు వర్తిస్తాయి. అన్‌టైడ్ గ్రాంట్ వినియోగం ఈ నిధులను స్థానిక అవసరాల కోసం వినియోగించుకోవచ్చు. కానీ జీతాలు లేదా పరిపాలన ఖర్చుల కోసం వినియోగించరాదు. వ్యవసాయం, గ్రామీణ గృహనిర్మాణం, పారిశుద్ధ్యం, విద్య వంటి అంశాల కోసం ఈ నిధులను వాడుకోవచ్చు. టైడ్ గ్రాంట్ వినియోగం ఈ నిధులను నీటి యాజమాన్యం, వాననీటి సంరక్షణ, పారిశుద్ధ్యం, మురికినీటి రీసైక్లింగ్ వంటి మౌలిక సదుపాయాల కోసం వినియోగించాలి. ఇదిలా

..మిగతా 2లో



సాయిబాబా నిర్బంధంపై


## సుప్రీంకు వెళ్తాం

పదేళ్లు జైల్లో నిర్బంధించిన కేంద్రం

నిర్దోషిగా కేసు నుండి బయటపడిన వైనం.. సమాజాన్ని చదివిన ప్రొ. సాయిబాబా
గన్‌పార్క్ వద్ద నివాళి అర్పించిన ప్రముఖులు
అనంతరం గాంధీ ఆస్పత్రికి బాడీ అప్పగింత

**హైదరాబాద్ అక్టోబర్14 (నిఘా న్యూస్):** గన్‌పార్కులోని అమరవీరుల స్థూపం వద్ద ప్రొఫెసర్ సాయిబాబా పార్థివ దేహానికి పలువురు నివాళులర్పించారు. అనంతరం ఇంటికి తరలించగా పలువురు నివాళి అర్పించారు. తదుపరి పార్థివదేహాన్ని గాంధీ ఆస్పత్రికి అప్పగించారు. అంతకుముందు గన్ పార్క్ వద్ద సీపీఐ నేత నారాయణతో పాటు పలువురు వామపక్ష నేతలు అంజలి ఘటించారు. సాయిబాబా అభిమానులు పెద్ద ఎత్తున అక్కడికి తరలివచ్చారు. కామ్రేడ్ సాయిబాబా అమర్‌రహే, లాల్ సలాం, ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. గన్‌పార్కు వద్ద 5 నిమిషాల సంతాప సమావేశం ఏర్పాటు చేస్తామని కుటుంబసభ్యులు, అభిమానులు కోరగా, పోలీసులు నిరాకరించారు. సాయిబాబా పార్థివదేహాన్ని అంబులెన్స్‌లోనే ఉంచి నిర్వహిస్తామని చెప్పినా అనుమతి ఇవ్వలేదు. దీంతో సాయిబాబా అభిమానులు, పోలీసుల మధ్య వాగ్వాదం జరిగింది. అనంతం సాయిబాబా భౌతికకాయాన్ని మౌలాలిలోని ఆయన నివాసానికి తరలించారు. పుస్తకాలు కాకుండా సమాజాన్ని

..మిగతా 2లో



2

ఫాక్స్‌కాన్ కంపెనీని

## సందర్శించిన రేవంత్

సాకర్యాల విషయంలో వెనకడుగు వేసేది లేదని వెల్లడి
రాష్ట్రంలో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని విజ్ఞప్తి

ప్రతి కుటుంబం నుండి...

## ఓ పారిశ్రామికవేత్త ఎదగాలి

అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్

- పెట్టుబడుల విషయంలో ఫ్రెండ్లీ గవర్నమెంట్
- నూతన పాలసీ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ తీసుకువస్తాం
- ఎంఎస్ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీలు తెస్తాం
- మొదటి 200 కంపెనీలకు అదనపు ప్రోత్సాహకాలు
- డ్రాఫ్ట్ పాలసీలో ప్రోత్సాహకాలకు ప్రతిపాదనలు
- అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష



**అమరావతి అక్టోబరు 14(నిఘా న్యూస్):** సచివాలయంలో ఇండస్ట్రియల్ డెవలప్మెంట్, ఎంఎస్ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్ డ్రాఫ్ట్ పాలసీలపై అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. నూతన పాలసీతో రాష్ట్రంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు తెచ్చేందుకు సీఎం చంద్రబాబు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. సమగ్ర మార్పులతో 7–8 శాఖల్లో

..మిగతా 2లో



2

మద్యం లాటరీతో...

## ఏపీకి 1,797.64 కోట్ల ఆదాయం

మొత్తం 3,396 మద్యం దుకాణాలకు
89,882 దరఖాస్తులు
షాపులు దక్కించుకున్న వారు 24 గంటల్లో
లైసెన్స్ ఫీజు చెల్లించాలని ఆదేశం



2

నవంబర్ 1 నుంచి...

## బీజేపీ ఉద్యమ బాట

మూసీ పేరుతో పేదల ఇళ్లు కూలగొడుతున్నారు
ప్రధాని నేతృత్వంలో దేవాలయాల అభివృద్ధి
దేవాలయాలకు యువత అధిక సంఖ్యలో వస్తున్నారు
కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి




## పల్లె పండగకు పవన్ శ్రీకారం

చంద్రబాబు అనుభవంతో అభివృద్ధికి అడుగులు
కలసికట్టుగా ప్రభుత్వాన్ని పరుగులు పెట్టిస్తున్నాం
గ్రామాల్లో సమస్యలు గుర్తించి పరిష్కరించే ప్రయత్నం
పల్లె పండగ వారోత్సవాల్లో పవన్ కళ్యాణ్

2

2,900 ఎకరాలలో 12 లక్షల

## చెట్ల నరికివేతకు సిద్ధమైన కాంగ్రెస్

తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు
మూసీ ఉనికినే దెబ్బతీసేలా రాడార్ సెంటర్
ఇక మూసీ సుందరీకరణలో అర్థం లేదు
వీఎల్ఎఫ్ రాడార్ స్టేషన్ ఏర్పాటుపై కేటీఆర్ ఆగ్రహం



2



కొండా సురేఖపై...

## కేటీఆర్ పరువు నష్టం

18వ తేదీకి
వాయిదా వేసిన నాంపల్లి కోర్టు

2

## ఎంబీబీఎస్ విద్యార్థి ఫీజు చెల్లించిన ఎమ్మెల్యే

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతుల మీదుగా చెక్కు అందజేత



**ఉప్పల్, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** చర్లపల్లి డివిజన్ మధు సుధన్ రెడ్డి కాలనీకి చెందిన లింగోజీ రమేశ్, మంగమ్మ కుమార్తె తేజశ్రీ కొత్త గూడం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఉప్పల్ శాసనసభ్యుడు బండారు లక్ష్మారెడ్డి తన స్వంత నిధులతో బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్ కి అయ్యే ఫీజు 29 వేల రూపాయల చెక్కును కేటీఆర్ చేతుల మీదుగా ఆయన నివాసంలో చెక్కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఎవరైనా ఎంబీబీఎస్ సీటు సాధిస్తే ఫీజు మొత్తం తానే చెల్లిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞానపాల్ రెడ్డి మృతికి కాంగ్రెస్ నివాళి



**రామంతాపూర్, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** రామంతాపూర్ చర్చి కాలనీ కి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జ్ఞానపాల్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు అని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి అన్నారు. ఉప్పల్ కార్పొరేటర్ రజిత రెడ్డి, లూకాస్, దేవి రెడ్డి, సందీప్, భాస్కర్ సంతాపం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు ఆయన చేసిన సేవలు మరువ లేనిదన్నారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి దేవుడు మనోధైర్యం కల్పించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి పార్టీ అండగా నిలుస్తుందని తెలిపారు.

## మంత్రి పొన్నంను కలిసిన ఆవుల శ్రీనివాస్ యాదవ్



**రామంతాపూర్, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని రామంతపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆదివారం మంత్రి నివాసంలో కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో బీసీ కులాలకు సంబంధించిన నిరుద్యోగులకు స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించే దిశగా కృషి చేయాలని కోరారు. బీసీల అభివృద్ధికి కృషి చేస్తున్న విధంగానే, చేతి వృత్తి కులాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తూ వారిని ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కార్మిక నాయకులు బొడ్డు సత్యనారాయణ గౌడ్, దమ్మి గారి కనకయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 33 ఫిర్యాదులు



**మేడ్చల్ కలెక్టరేట్, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** జిల్లా కలెక్టరేట్ కార్యాల యంలో సోమవారం నిర్వహిం చిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి ఆయా విభాగాలకు చెందిన 33 ఫిర్యాదులు ప్రజల నుండి వచ్చాయి. ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

## కలెక్టర్ సమక్షంలో మద్యం షాపులకు లాటరీ



**నెల్లూరు, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** నెల్లూరు జిల్లా వ్యాప్తంగా 182 మద్యం షాపులకు గాను 3872 అప్లికేషన్లు వచ్చాయి, జిల్లాలో 11 ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో పరిధిలో ఈ మద్యం షాపులు తెరుచుకోనున్నాయి. మద్యం షాపుల కేటాయింపులో ఎటువంటి అవకతవకలు లేకుండా ఉండేందుకు నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ స్వయంగా లాటరీలు ఎత్తుతూ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారులతో పాటు పోలీసులు ఇతర ప్రభుత్వ యంత్రాంగం పాల్గొన్నారు.

# అనపర్తిలో 14 కోట్లతో రహదారుల నిర్మాణం

- గ్రామాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి
- గ్రామ గ్రామాన పల్లె పండుగ వారోత్సవాలు
- హాజరైన ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి



**బిక్కవోలు, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం కొంకుదురు గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, పల్లె పండుగ వారోత్సవాలలో భాగంగా గ్రామాల్లో సిమెంట్ రోడ్డు లకు శంకుస్థాపన గావించారు. ముందుగా పందలపాక గ్రామంలో నందమూరి తారక రామారావు విగ్రహానికి, నల్లమిల్లి మూలారెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి పందలపాక నుండి బైక్ ర్యాలీగా బయలుదేరి కొంకూదురు గ్రామం చేరుకుని ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యవేక్షణలో గ్రామ గ్రామం అభివృద్ధి చెందాలని ధ్యేయంతో ముందుగా సిమెంట్ రోడ్డు నిర్మాణాలను చేపట్టడం జరుగుతుందని గత ప్రభుత్వ కాలంలో గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చాక గ్రామాలను అభివృద్ధి సంక్షేమ దిశగా పూర్తి స్థాయిలో ముందుకు తీసుకెళ్లాలని ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం పల్లె పండుగ వారోత్సవాలను నిర్వహించి గ్రామ గ్రామానికి కావలసిన సిమెంట్ రోడ్లు తదితర అవసరాలను తీర్చే దిశగా ముందుకు వెళుతుందన్నారు. అందులో భాగంగా అనపర్తి నియోజకవర్గానికి సంబంధించి దాదాపుగా 14 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లుకు గాను బిక్కవోలు మండలం సంబంధించి 3.49 కొట్లు సీసీ రోడ్ల అభివృద్ధి పనులకు కొంకుదురులో రూ.16 లక్షలతో సీసీ రోడ్లు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండల ఎన్డీఏ నాయకులు, కొంకుదురు, పందలపాక గ్రామ ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాయిబాబాకు నివాళులర్పించిన హరీష్ రావు



**మౌలాలి, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** భారతీయ పండితుడు, రచయిత, మానవ హక్కుల కార్యకర్త, ఢిల్లీ యునివర్సిటీ ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా మరణ వార్త తెలుసుకొని మౌలాలిలోని వారి నివాసానికి వెళ్లి వారి పార్థివ దేహానికి మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ లు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని ఆనంద్ కళాశాలలో ఇంగ్లిష్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసరుగా పనిచేసారని ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దారని, ఎంతోమందికి ఆదర్శంగా ఉన్నారని వారి జీవనశైలి చెప్పకనే చెబుతుందని అన్నారు. తన జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాలు ఒడిదుడుకులు ఎదుర్కొని ముందుకు సాగారని గుర్తు చేశారు. స్వేచ్ఛ సమానత్వం కోసం పాటుపడి పదేళ్ల జైలు జీవితం గడిపారని గుర్తు చేశారు. ఎంతో ఉన్నతమైన తన తెగువ దృఢ సంకల్పం భావితరాలకు ఆదర్శప్రాయంగా నిలిచారని తెలిపారు. ఉగ్రవాద కార్యకలాపాల నిరోధక చట్టం కింద ఆయనను 2017లో జైలులో నిర్బంధించగా, 2024లో నిర్దోషి అని తేలడంతో విడుదల చేసారని తెలిపారు. జీఎన్ సాయిబాబా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని నిజాం వైద్య విజ్ఞాన సంస్థ (నిమ్స్)లో చేరి చికిత్స పొందుతూ మరణించారని, చాలా బాధాకరమైన విషయం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కాసం మహిపాల్ రెడ్డి, నాయకులు నిసార్ అహ్మద్ గోరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత

### జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి



**శ్రీకాకుళం, అక్టోబరు 14 (నిఘా న్యూస్):** ప్రజా ఫిర్యాదులు స్వీకరణ పరిష్కారం కార్యక్రమంలో వచ్చే ప్రజా ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలన్నారు. చట్ట పరిధిలో చర్యలు చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి ప్రజల నుంచి పిర్యాదులు స్వీకరించి,వారితో ముఖాముఖి మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదు దారుల అర్జీలు,వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా తక్షణమే సంబధిత పోలీసు అధికారులకు తెలియ పరిచి, చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశించారు. ప్రజా పిర్యాదులు పట్ల అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచించారు. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ స్వయంగా అర్జీ దారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని ఎస్పి ఆదేశించారు. ఈ క్రమంలో నడవలేని వృద్ధులు, వికలాంగుల వద్దకు జిల్లా ఎస్పీ వెళ్లి వారి సమస్యలు తీసుకొని సమస్యలు పట్ల సానుకూలంగా స్పందించి పరిష్కారం చూపిస్తానని భరోసా కల్పించారు. మొత్తం ఫిర్యాదులు వివరాలు,50. కుటుంబ తగాదాలపై 8 ఫిర్యాదులు, మోసపూరితమైన అంశాలపై 2, సివిల్, ఆస్తి తగాదాలపై 14 ఫిర్యాదులు, ఇతరత్ర అంశాలపై 12, పాత ఫిర్యాదులు 14 అందినాయి.

# డిగ్రీ కళాశాలలో బెల్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు




**ఉప్పల్, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో సోమవారం బెల్ (భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్) నాచారం అధికారుల ఆధ్వర్యంలో విజిలెన్స్ అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్ కంపెనీ అధికారులు జిఎం.డా.సిహెచ్ విశ్వనాథం, ఎజిఎం వి ప్రకాష్ రావ్, విజిలెన్స్ అధికారి రూత్ బెక్కం, మహేందర్ రెడ్డి, ఫణిమాధురి, జి.రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు. బెల్ కంపెనీ అధికారులు జిఎం.డా.సిహెచ్ విశ్వనాథం మాట్లాడుతూ దేశ ఆర్థిక రాజకీయ సామాజిక పురోగతికి అవినీతి ప్రధాన అవరోధమవుతోందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం, పౌరులు, ప్రైవేట్ రంగం అందరూ అవినీతి నిర్మూలనకు కలిసికట్టుగా కృషి చేయాలని ఆకాంక్షించారు. జి.ఎం.డా.సిహెచ్ విశ్వనాథం అవినీతి వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ అవినీతి నిర్మూలనలో యువత ముందుండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని రాజనీతిశాస్త్ర అధ్యాపకులు పి.విజయ్ కుమార్, ఎన్ ఎస్ ఎస్ పిఓ జె.విశ్వనాథ్ కుమార్ సమన్వయ పరచారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.రవిప్రసాద్, డా.రాజశ్రీ, డా.సిహెచ్ సత్యనారాయణ, డా.జి.తిరుపతయ్య, కె.గీత, ఎస్.యమున, డా.వి.శ్రీనివాసరావు, డా.ఆర్ చంద్రసాగర్ తదితర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. కళాశాల సాహిత్య విభాగం తరపున డా.ఆర్.చంద్రసాగర్, పి.ధనలక్ష్మి, వై.అనిత, కె.విద్య కార్యక్రమాలను సమన్వయ పరచారు. భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, నాచారం వారి భాగస్వామ్యంతో విద్యార్థినీ విద్యార్థులకు అవినీతి అంశంపై క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

# ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కేంద్ర బృందం



**కాప్రా, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** కేంద్ర ప్రభుత్వానికి చెందిన పర్యవేక్షక బృందం సోమ వారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లోని కుషాయిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల కింద ముఖ్యమైన ఆరోగ్య సూచికలను సమీక్షించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి రఘునాథ స్వామి కేంద్ర బృందానితో సమీక్షలో పాల్గొన్నారు. ఈ పరిశీలనలో ప్రధానంగా వ్యాక్సిన్ లాజిస్టిక్స్, పుట్టిన వెంటనే ఇచ్చే టీకాల ప్రక్రియ, అనాఫైలాక్సిస్ కిట్ల వంటి కీలక వనరుల లభ్యతపై దృష్టి సారించారు. పుట్టిన వెంటనే ఇచ్చే టీకాల నిర్వహణ, తల్లులతో చర్చలు జరిపి, ఎంసిపి కార్డుల ద్వారా టీకా ప్రగతిని ట్రాక్ చేయడం ఎలా జరుగుతోంది, అన్నదానిపై బృందం పరిశీలించింది. పుట్టిన వెంటనే టీకాలు ఎందుకు ఇవ్వలేకపోయారు, అనే కారణాలను కూడా ఈ సందర్భంగా విశ్లేషించారు. ఈ పరిశీలనలో ఉపజిల్లా వైద్య ఆరోగ్య అధికారిలు డా.సత్యవతి, డా.శోభ, జిల్లా ప్రోగ్రామ్ అధికారులు డా. సరస్వతి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే,ఎంపీని కలిసిన పెబ్బేరు కాంగ్రెస్ నేతలు



**పెబ్బేరు, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవికి వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం పెబ్బేరు మండలం రంగాపురం కాంగ్రెస్ నాయకులు జమ్మి పెట్టి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గం ప్రజలందరికి అన్నింటా శుభం చేకూరాలని వేడుకున్నారు. ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ ఈ విజయదశమితో అందరి దశ మారాలని, సమాజంలో ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని దుర్గామాతను ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో రంగాపురం నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య,నాజా జిల్లా అధ్యక్షులు మందడి చిరంజీవి,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కావలి చిన్నోడు,బాపనపల్లి రమేష్, రాములు యాదవ్,బేరికి అంజి,సలీం పాల్గొన్నారు.

## ఘనంగా ఉప సర్పంచ్ జన్మదిన వేడుకలు



**బిక్కవోలు, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** తూర్పు గోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం పందలపాక గ్రామ ఉపసర్పంచ్ పడాల వెంకట రామారెడ్డి పుట్టిన రోజు వేడుకలు గ్రామస్తులు అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చిన్న బుజ్జి లాంటి నాయకుడు మన గ్రామంలో ఉండటం మన గ్రామం చేసుకున్న అదృష్టం అంటూ ప్రశంసలు కురిపించారు. దీనికి సంబంధించి బిక్కవోలు మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం వి వి ఎస్ ఎన్ రెడ్డి మాట్లాడుతూ ఎవరైనా తెలిసిన వారికి మాత్రమే అండగా నిలబడతామని కానీ చిన్న బుజ్జి కుటుంబం సాయం అని తన గడప తొక్కిన ప్రతి ఒక్కరికి లేదనకుండా సాయం చేయడం ఆ కుటుంబానికే చెల్లిందని అటువంటి వారి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం అనేది బాధ్యతగా తీసుకున్నామని చిన్న బుజ్జి పుట్టినరోజు అంటే మా ఇంటిలో పండగల చేస్తామని ఆయన అనడం విశేషం. ఏది ఏమైనా చిన్న బుజ్జి లాంటి నాయకుడు ఈ గ్రామంలో ఉండడం అదృష్టంగా భావించాలని ఆయన ప్రశంసలు కురిపించారు.


## ఎల్ఐసి పాలసీదారులకు బోనస్ రేటు పెంచాలి

### వనపర్తి బ్రాంచ్ లియాపి అధ్యక్షులు మన్నెం



**పెబ్బేరు, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** ఎల్ఐసి పాలసీదారులకు బోనస్ రేటు పెంచాలని వనపర్తి బ్రాంచ్ ఎల్ఐసి ఆఫీసు నందు సోమవారం వనపర్తి బ్రాంచ్ లియాపి అధ్యక్షులు మన్నెం అధ్యక్షతన ఎల్ఐసి ఏజెంట్లు గేటు ధర్నా నిర్వహించారు. వనపర్తి బ్రాంచ్ లియాపి అధ్యక్షులు మన్నెం మాట్లాడుతూ పాలసీ హోల్డర్స్ బోనస్ రేటును పెంచాలి, జీఎస్టీని రద్దు చేయాలి, ఎల్ఐసిలో పాత ఇన్సూరెన్స్ పాలసీల పద్ధతిని కొనసాగించాలి, కొత్త పాలసీ పద్ధతిని రద్దు చేయాలి, లోన్ పై వేసిన వడ్డీని తగ్గించాలి, ఏజెంట్ల కమిషన్ పెంచాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో వనపర్తి బ్రాంచ్ లియాపి నాయకులు ఎల్ఐసి ఏజెంట్లు పాల్గొన్నారు.

## టెక్కలి డిగ్రీ కళాశాలలో 17న జాబ్ మేళా



**శ్రీకాకుళం, అక్టోబరు 14 (నిఘా న్యూస్):** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 10వ తరగతి నుంచి డిగ్రీ వరకు విద్యార్హత కలిగి 18 నుంచి 30 సంవత్సరాల మధ్య వయస్సు గల నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో భాగంగా మినీ జాబ్ మేళా కార్యక్రమాన్ని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, టెక్కలిలో అక్టోబరు17న నిర్వహించ బడుతుందని నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి ఉరిటి సాయి కుమార్ తెలిపారు. ఈ ఉద్యోగ మేళా లో మూడు స్థానిక, బహుళజాతి(ఎం.ఎన్.సి.ఎస్) కంపెనీలు పాల్గొనిచున్నవి, కావున అర్హత,ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేయడం జరుగుతుంది. అర్హత కలిగిన నిరుద్యోగ యువత వారి విద్యార్హత పత్రాలు నకలు, ఆధార్ కార్డు నకలు, 3 బయోడేటా పత్రాలు, 2 పాస్పోర్ట్ సైజు ఫోటోలతో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి ఉరిటి సాయి కుమార్ కోరడమైనది. మరిన్ని వివరాలకు 91824 80410 నెంబర్లు సంప్రదించగలరు.

# గ్రూప్-1 పరీక్షల పై కలెక్టర్ సమీక్ష



**మేడ్చల్ కలెక్టరేట్, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహిస్తున్న గ్రూప్-1 సర్వీసెస్ మెయిన్స్ రాత పరీక్షకు అభ్యర్థులను మధ్యాహ్నం 12.30 గంటల నుండి 1.30 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రాలలోనికి అనుమతిస్తారని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 21 నుండి 27 వరకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహిస్తున్న గ్రూప్-1 సర్వీసెస్ మెయిన్స్ రాత పరీక్షకు గాను సంబంధిత అధికారులు సమన్వయంతో పరీక్షలు సజావుగా ప్రశాంతంగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ గౌతం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహిస్తున్న గ్రూప్ -1 సర్వీసెస్ మెయిన్స్ రాత పరీక్షకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 27 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ పరీక్ష మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహిస్తారన్నారు. మధ్యాహ్నం 12.30 గంటల నుండి 1.30 వరకు మాత్రమే పరీక్షా కేంద్రాలలోనికి అభ్యర్థులను అనుమతిస్తారని స్పష్టం చేసారు.



మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో జరిగిన వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు, దసరా దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో శాంతిభద్రతలను తన పోలీసు సిబ్బందిచే సమర్థవంతంగా నిర్వహించి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూసిన మీర్పేట్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజుని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు దోమలపల్లి ధనలక్ష్మి రాజ్ కుమార్ సన్మానించారు.

*-బాలాపూర్, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):*

# ప్రో కబడ్డీ పోటీల్లో లార్డ్స్ విద్యార్థుల జయకేతనం



**బాలాపూర్, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** స్టార్ స్పోర్ట్స్, వెంకట్ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రో కబడ్డీ సీజన్ 5 లార్డ్స్ విద్యార్థులు ఫైనల్ కి క్వాలిఫై అయ్యారు. మొదటి రౌండ్ లో ఎస్ఆర్ డిజీ పాఠశాల విద్యార్థులపై 16-29, రెండవ రౌండ్లో భారతీ విద్యా భవన్ విద్యార్థులపై 17-33 స్కోర్లతో గెలుపొందారు. ప్రో కబడ్డీలో అర్హత సాధించిన విద్యార్థులను లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్ గౌడ్, ప్రిన్సిపల్స్ రామిడి సంతోష్, బానూరు శ్రీనివాస్ రెడ్డి, ఇంచార్జి అభిలాష్, పీఈటీ రమేష్, వెంకటేష్ అభినందించారు

# రాష్ట్ర క్రీడగా కబడ్డీకి పూర్వ వైభవం

### కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు



**శ్రీకాకుళం/విజయనగరం, అక్టోబరు 14 (నిఘా న్యూస్):** రాష్ట్ర క్రీడ కబడ్డీకి పూర్వ వైభవం తెచ్చేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పిలుపునిచ్చారు. విజయనగరంలో పైడితల్లి అమ్మవారి ఉత్సవాల సందర్భంగా ఆదివారం రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. పైడితల్లి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



దసరా పండుగ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన తుక్కుగూడ మున్సిపల్ కౌన్సిలర్ రవి నాయక్, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు శ్రీధర్ రెడ్డి, రాహుల్.

*-పహాడీషరీఫ్, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):*

# పాతపట్నంలో 91 పనులకు 537.25 లక్షలు విడుదల

### పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవింద రావు



శ్రీకాకుళం, అక్టోబరు 14 (నిఘా న్యూస్): గ్రామాల అభివృద్ధి కోసం పల్లె పండగ వారోత్సవాలు సందర్భంగా పాతపట్నం నియోజక వర్గానికి 537.25 లక్షల రూపాయిలు మంజూరు అయ్యాయని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవింద రావు తెలిపారు.ఐదేళ్ళ పాటు వైసీపీ విధ్వంస పాలన కొనసాగిన తరువాత,మళ్ళీ మన పల్లెలు అభివృద్ధి బాట పడుతున్నాయి. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామాల్లో మౌలిక సదుపాయాలు పెద్దఎత్తున కల్పించేందుకు మునుపెన్నడూ జరగని విధంగా గ్రామ పంచాయతీల అభివృద్ధికీ వారం రోజులపాటు నిర్వహించనున్న పల్లె పండుగ వారోత్సవాలను పాతపట్నం నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు మామిడి గోవిందరావు మొదటి రోజు పాతపట్నం మండలంలోని చిన్న లోగిడి,పెద్ద లోగిడి,లాభర, పేదూరు, బొమ్మిక, గ్రామలలో బిటిరోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే ఎంజీఆర్ శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజక వర్గంలో సిసిరోడ్లు, బిటి రోడ్లు, నీటి సంరక్షణ ట్రెంచులు, గోకులాలను పెద్దఎత్తున అన్నిగ్రామాల్లో నిర్మిండం జరుగు తుందన్నారు. ఎంజిఎన్ఆర్ఈజి ఎస్ ద్వారా 91 పనులకు 537.25 లక్షలు నిధులతో పాతపట్నం మండలంలో పెద్దఎత్తున అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని తెలిపారు. పల్లెపండుగ ద్వారా పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు నేడు రాష్ట్రంలో శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.

# ఫ్లైఓవర్ నిర్మాణ పనుల్లో జాప్యంపై నిరసన

### ప్లే కార్డులతో నిరసనకు దిగిన స్థానికులు

### న్యాయవాది శ్రీకాంత్ దేవరుప్పల



**అంబర్ పేట, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** అంబర్ పేట ఫ్లైఓవర్ నిర్మాణ పనులు నత్త నడకగా సాగడం పట్ల స్థానిక ప్రజలు ప్లే కార్డులను ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. సామాజిక కార్యకర్త, న్యాయవాది శ్రీకాంత్ దేవరుప్పల ఆధ్వర్యంలో ప్రజలు అంబర్ పేట్ ప్రధాన రహదారిపై సోమవారం ప్ల కార్డులను ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ దాదాపు ఆరు సంవత్సరాల క్రితం కేంద్ర ప్రభుత్వం ఈ ఫ్లైఓవర్ నిర్మాణ పనులను మొదలుపెట్టిందని తెలిపారు.ఏళ్లు గడుస్తున్నా ఫ్లైఓవర్ నిర్మాణ పనులు పూర్తి కాలేదని ఆరోపించారు. ఈ ఫ్లైఓవర్ నిర్మాణం కారణంగా రోడ్లు పూర్తిగా పాడైపోయి, దుమ్ము ధూళితో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆయన తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇటీవల అంబర్ పేట్ మున్సిపల్ గ్రౌండ్ లో బతుకమ్మ వేడుకలను నిర్వహించారని, ఇక్కడికి మహిళలు బతుకమ్మలను తీసుకొచ్చే క్రమంలో రోడ్డుపై రాళ్లు రప్పలు తగిలి వారి కాళ్లకు గాయాలయ్యాయని ఆయన గుర్తు చేశారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న, అంబర్ పేట ఫ్లైఓవర్ నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయడంలో ఆయన విఫలమయ్యారని ఆరోపించారు. ఈ ఫ్లైఓవర్ నిర్మాణ పనుల్లో జాప్యం కారణంగా స్థానిక ప్రజలు నరకం అనుభవిస్తున్నారని, వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది అవుతుందని ఆయన తెలిపారు. రోడ్లపై ఏర్పడిన గోతుల కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా అంబర్ పేట ఫ్లైఓవర్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజల ఇబ్బందులను దూరం చేయాలని శ్రీకాంత్ డిమాండ్ చేశారు.

# పది రూపాయల నాణెములపై అపోహలు వద్దు

### యుబిఐ బ్యాంకు మేనేజర్ శ్యామ్ కుమార్



**ధర్మపురి, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** ధర్మారం మండలం నర్సింగపూర్ బ్రాంచ్ యూనియన్ బ్యాంక్ మేనేజర్ వేల్పుకొండ శ్యామ్ కుమా పదిరూపాయల నాణెములు చెల్లుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా మేనేజర్ శ్యామ్ మాట్లాడుతూ ఆర్బిఐ పదిరూపాయల నాణెములను రద్దు పరచలేదని చెలామణి లోనే ఉన్నాయని తెలిపారు. పది రూపాయల నాణెములపై అపోహలు వద్దని, పదిరూపాయల నాణెములతో ప్రజలు లావాదేవీలు జరుపుకోవాలని కోరారు. కొందరు తెలియక పది రూపాయల నాణెములు చెల్లుబాటులో లేవని వాటిని స్వీకరించడం లేదన్నారు. యుబిఐ నర్సింగా పూర్ బ్రాంచ్ పరిధిలోని గ్రామాలలో సోమవారం రోజున దుకాణలు, ప్రజలకు పది రూపాయల నాణెములపై అవగాహన కల్పించామన్నారు. ప్రజలు అనవసరమైన అపోహలు నమ్మవద్దని ప్రజలకు, దుకాణదారులకు సూచించారు. తమ యూనియన్ బ్యాంకులో పది రూపాయల నాణెములు స్వీకరిస్తామని తెలిపారు. తమ బ్యాంకు సేవలను వినియోగదారులు వినియోగించుకోవాలని మెరుగైన సేవలు ఖాతాదారులకు అందించేందుకు తమ యూనియన్ బ్యాంకు సిద్ధంగా ఉందని మేనేజర్ తెలిపారు. యుబిఐ బ్యాంక్ మేనేజర్ వెల్పుకొండ శ్యామ్ కుమార్, బ్యాంక్ అసిస్టెంట్ ముత్యాల రమేష్, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం మిషన్లపై విశ్వాసం లేదు

### వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** ఈవీఎం మిషన్ల పై విశ్వాసం లేదని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి నివాసంలో ఆయన మాట్లాడుతూ భారతదేశం గతంలో గొప్ప ప్రజాస్వామ్య దేశమని, ప్రజలే పాలకులను ఎన్నుకునే వారని, కానీ ప్రస్తుతం ఈవీఎం మిషన్లు, ఈవీఎం మిషన్ల వెనుక వున్న స్వార్థ రాజకీయ శక్తులే శాసిస్తున్నాయని వివరించారు. గత నాలుగు నెలల క్రితం ఆంధ్ర ప్రదేశ్ లో జరిగిన ఎన్నికలలో ప్రజలే స్వయంగా తమ ఓట్లు వైసీపీ కి వేస్తే ఏమయ్యాయని ప్రశ్నించారని, ప్రస్తుతం హర్యానా ఎన్నికలలో కూడా ఇదే విధంగా ప్రజా గ్రహం వలన ఈవీఎం మిషన్ల విషయం మరోసారి తెరపైకి వచ్చిందని వివరించారు. ఈవీఎం మిషన్ల విషయంలో ప్రజల అపోహలు తీర్చాల్సిన కేంద్ర ఎన్నికల సంఘం మాత్రం కేంద్రంలోని అధికార బిజెపి చేతిలో కీలుబొమ్మలా మారిందని విమర్శించారు. ఈ విషయంలో సుప్రీం కోర్టు అయినా జోక్యం చేసుకోవాలని కోరారు. కేవలం ప్రపంచంలో 18 దేశాలలో మాత్రమే అమలులో వున్న ఈవీఎం మిషన్లను భవిష్యత్తు ఎన్నికలలో వినియోగించరాదని, వినియోగించిన పక్షంలో తాను రానున్న ఎన్నికలలో పోటీ చేయనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, మాజీ టిటిడి బోర్డు మెంబర్ టంగుటూరి మారుతీ ప్రసాద్, కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, గుర్రం లావణ్య, మన్నె సత్యం, గరిశపాటి లక్ష్మీదేవి, నాయకులు ద్వార్శల భాస్కర్ రెడ్డి, పోసా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు.. సాగు భూములు ఇవ్వాలని ముస్లిం లీగ్ వినతి



**మర్రిపాడు, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** నెల్లూరు జిల్లా ఆత్మకూరులో ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ అధ్యక్షులు హైకోర్టు సీనియర్ అడ్వకేట్ బషీర్ అహ్మద్ పిలుపులో భాగంగా సోమవారం ఆత్మకూరు మండల తహసీల్దారుకు ముస్లిం లీగ్ (ఐయుఎంఎల్) పార్టీ స్టేట్ మీడియా ఇన్చార్జ్ మహమ్మద్ హసన్ బేగ్, జిల్లా ఇంచార్జ్ సయ్యద్ షకూర్ ఆధ్వర్యంలో సాగుభూమి కోసం అర్జీలు సమర్పించారు. ఆత్మకూరు మండలంలోని ముస్లింలు వ్యవసాయ కూలీలు బీడీ కార్మికులు, పాచి పనులు, భవన నిర్మాణా పనులు,కరువు పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ముస్లిం మైనారిటీ మతస్తులైన సుమారు 60 కుటుంబాలకు సంబంధించిన ముస్లిం మహిళలు సాగు భూమి కోసం వినతి పత్రాన్ని అందజేశారు. వారందరూ తహసీల్దారుకి తాము కూలీలుగా జీవనం సాగిస్తున్న నిరుపేదలైన మాకు వ్యవసాయ అనుకూలమైన సాగు భూమిని ప్రభుత్వం తరఫున ఇప్పించాలని, తద్వారా ఆర్థిక పరిపుష్టితో పాటు సామాజిక ఎదుగుదలకు తోడ్పడుటకు అవకాశం కల్పించవలసినదిగా ఆత్మకూరు తహసిల్దారుని కోరడం జరిగినది. ఈ విషయమై తహసిల్దారు సానుకూలంగా స్పందిస్తూ ప్రస్తుతం భూ పంపిణీ కార్యక్రమం చేపట్టడం లేదని ప్రభుత్వం అటువంటి కార్యక్రమం తీసుకున్న వెంటనే ప్రధమ ప్రాధాన్యత కల్పించ బడుతుందని తెలిపారు. ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ నెల్లూరు జిల్లా ఇంచార్జ్ సయ్యద్ షకూర్ మాట్లాడుతూ ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ రాష్ట్ర అధ్యక్షుడు హైకోర్టు సీనియర్ న్యాయవాది బషీర్ అహ్మద్ పిలుపులో భాగంగా చేపట్టామని రాష్ట్ర వ్యాప్తంగా ముస్లిం సమాజం ఆర్థిక అసమానతులను ఎదుర్కొంటుందని వారి మెరుగైన జీవనం కోసం సాగుభూమి అందించ గలిగినప్పుడే ముస్లిం సమాజం జీవనం మెరుగు పడుతుందని అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముస్లింలకు సాగుభూమి ఇప్పించాలని ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసుకుంటుందని, నెల్లూరు పాత జిల్లాలోని 47 మండల కేంద్రాలలో ముస్లింలకు సాగు భూమి ఇవ్వాలని అర్జీలు సమర్పిస్తున్నామని నేడు ముస్లింలు దారిద్ర రేఖకు దిగువుగా ముస్లిం సమాజం దుర్భర జీవనం కొనసాగిస్తున్నారని ఆర్థిక పరమైన సమస్యలతో పాటు అనారోగ్య రుగ్మతలకు లోనై దుర్భర జీవితాన్ని నేడు ముస్లిం సమాజం గడుపుతుందని, ఎస్సీ, ఎస్టీ ల కంటే అసమానత జీవనం ముస్లిం సమాజం అనుభవిస్తుందనే విషయం 2005 జస్టిస్ రాజేంద్ర సచార్ కమిటీ బహిర్గతం చేసిందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ముస్లిం సమాజం మెరుగైన జీవనం కొనసాగించడానికి సాగుభూమి కేటాయించి గౌరవప్రదంగా జీవనం కొనసాగే విధంగాతోడ్పాటు అందించాలని కోరారు.




డిఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ ఎన్.లింగయ్య ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ఐదు మంది బాధితులు డిఎస్పీ ని కలిసి సమస్యలను తెలిపి అర్జీలు ఇవ్వడం జరిగింది. వారి సమస్యలను విన్న డీఎస్పీ సంబంధిత సిఐ, ఎస్ఐ పోలీసు అధికారులకు ప్రత్యక్షంగా ఫోన్ లో మాట్లాడి బాధితుల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని కోరారు.

*-నారాయణపేట, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):*

# కేతా మన్నేరుకు వరద ప్రవాహం

### ప్రజలందరూ అప్రమత్తంగా ఉండండి

### సబ్ ఇన్స్పెక్టర్ కాసుల శ్రీనివాసరావు



**మర్రిపాడు, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** మర్రిపాడు మండల వ్యాప్తంగా తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఆదేశించారు. తెల్లవారు జామున నుంచి కురుస్తున్న వర్షాలకు ప్రధాన వాగు అయినా కేతామన్నేరుకు వరద ప్రవాహం వచ్చి చేరుతుంది. ఈ సందర్భంగా పడమట నాయుడు పల్లి చుంచులూరు గ్రామాలలో ప్రవహించే కేతామన్నేరు వాగుపై ఉండే కాజ్వేలను, సన్నవారుపల్లి వాగులను ఎస్సై శ్రీనివాసరావు పరిశీలించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మూడు రోజులపాటు వర్షాల ప్రభావం ఉన్నందువలన వలన కేతామన్నేరు వాగు పరిసర ప్రాంతాల ప్రజలు రాకపోకల విషయంలో జాగ్రత్తలు పాటించి అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని మర్రిపాడు ఎస్సై శ్రీనివాసరావు హెచ్చరించారు.

# తొలగించిన విగ్రహాలను ఏర్పాటు చేయాలి

### మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డికి వినతి



**మేడ్చల్, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని అత్వెల్లి గ్రామం వద్ద చేపడుతున్న జాతీయ రహదారి రోడ్డు పనుల్లో భాగంగా ఎన్ హెచ్ 44 అధికారులు తొలగించిన మహాత్మా గాంధీ, బాబా సాహెబ్ అంబేద్కర్, సుభాష్ చంద్రబోస్, స్వామి వివేకానంద, వేమన విగ్రహాలను వెంటనే స్థానికంగా ఏర్పాటు చేయాలని కోరుతూ స్థానిక కౌన్సిలర్లు జాకట దేవరాజ్, మానస శ్రవణ్ గుప్తా, నా రెడ్డి కృష్ణవేణి, రొయ్యపల్లి సరిత మల్లేష్ గౌడ్ మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డికి వినతి పత్రాన్ని సమర్పించారు. స్థానిక ప్రజాప్రతినిధులకు ఎలాంటి సమాచారం లేకుండా మహనీయుల విగ్రహాలను తొలగించడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తొలగించిన విగ్రహాలను తిరిగి స్థానిక ప్రజా ప్రతినిధులతో సంప్రదింపులు జరిపి ప్రతిష్టించాలని వారు కోరారు. తొలగించిన విగ్రహాలకు బదులుగా కొత్త విగ్రహాలను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మూడో వార్డు కౌన్సిలర్ జాకట దేవరాజ్, నాయకులు రొయ్యపల్లి మల్లేష్ గౌడ్, శ్రవణ్ గుప్తా పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఔషధాలు ఉండాలి

### సామాజిక ఆరోగ్య కేంద్రం తనిఖీలో డి సి హెచ్ ఎస్ డా. చంద్రశేఖర్



**రాజేంద్రనగర్, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** రోగులకు అవసరమగు మాత్రలు, ఔషధాలు ఫార్మసీ విభాగంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని డి సి హెచ్ ఎస్ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ వెల్లడించారు. ఔషధాల కొరత లేకుండా, ఎప్పటికప్పుడు అవసరమగు ఔషధాలు తెప్పించుకోవాలని సూచించారు. ఆకస్మిత తనిఖీలో భాగంగా డి సి హెచ్ ఎస్ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ రాజేంద్రనగర్ లోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి పర్యటించి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గ లతతో కలిసి ఆరోగ్య కేంద్రంలోని వివిధ వైద్య విభాగాలను పరిశీలించారు. ఓ.పి వైద్య విభాగంలో, ఐపి వైద్య విభాగంలో రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అదేవిధంగా ప్రసూతి వైద్య విభాగం, ఫార్మసీ ఔషధాల నిల్వ విభాగాన్ని పరిశీలించారు. అన్ని వైద్య విభాగాలలో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తుండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. డి సి హెచ్ ఎస్ అధికారిగా డాక్టర్ చంద్రశేఖర్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారి ఆసుపత్రికి రావడంతో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గ లత ఘన స్వాగతం పలికి, పూలమాలలతో, శాలువులతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది ఉన్నారు.



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కు దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్, కే.పి.వివేక్, మాధవరం కృష్ణారావు తదితరులు.

*-అంబర్ పేట, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):*

## నెల్లూరు జిల్లా ప్రజలకు కాకాణి విజ్ఞప్తి

**తుఫాను హెచ్చరికల పట్ల అప్రమత్తంగా ఉండాలని వినతి**



**సర్వేపల్లి, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** తుఫాను హెచ్చరికల నేపథ్యంలో నెల్లూరు జిల్లా సర్వేపల్లి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తుఫాను సమయం లో తీవ్రమైన పెనుగాలులు వీచే అవకాశం, పిడుగులు పడే ప్రమాదం ఉంటుంది కాబట్టి పశువుల కాపరులు, రైతులు ప్రజలందరూ అప్రమత్తంగా వుండి అవసరమైతే తప్ప బయటకి వెళ్లకుండా ముఖ్యంగా చెట్ల కింద, కరెంటు స్తంభాల కింద ఉండకుండా ఇంట్లోనే సురక్షితంగా ఉంటు జాగ్రత్తలు వహించాలని, ముఖ్యంగా తీర ప్రాంత ప్రజలు మత్స్యకారులు ఈ సమయంలో వేటకు వెళ్ళకుండా అప్రమత్తంగా, సురక్షిత ప్రాంతాలలో వుండాలని కోరారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి



**అశ్వారావుపేట, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండల పరిధిలో విజయపురి కాలనీలో పక్కా సమాచారంతో పేకాట స్థావరంపై ములకలపల్లి ఎస్సై కిన్నెర రాజశేఖర్, కానిస్టేబుల్ తిరుపతి, ప్రసాద్ లతో కలసి దాడి చేయగా ఏడుగురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు, 52 పేక ముక్కలతో పాటు నగదును స్వాధీనం చేసుకున్నట్లు వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## సాయిబాబా మృతి.. వామపక్ష ఉద్యమాలకు తీరని లోటు



**అబ్దుల్లాపూర్ మెట్, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** ప్రపంచ విప్లవ మానవుడు, సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రజా ఉద్యమకారుడు కవి, మేధావి కామ్రేడ్ జి.ఎన్ సాయిబాబా ఆకస్మిక మృతి చాలా బాధాకరం అని వామపక్ష ఉద్యమాలకు తీరని లోటని సిపిఐ నాయకులు అన్నారు. వారి మృతికి సంతాపం తెలియజేస్తూ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటి నర్సింహ్మ విఎస్ బోస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, హైదరాబాద్ నగర కార్యదర్శి ఛాయాదేవి, తదితరులు జోహార్లు అర్పించారు.

## లెప్రసీ కుటుంబాలకు నిత్యావసరాల పంపిణీ



**అబ్దుల్లాపూర్ మెట్, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధి శాంతినగర్ లెప్రసీ కాలనీ, సంతోష్ నగర్ కాలనీలో 50 లెప్రసీ కుటుంబాలకు శ్రీ శారద సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ ముఖ్య అధినేత పి.శారద, శ్రీలక్ష్మి ప్రసులాంబ, భవానీ ప్రసాద్, త్యాగరాజు, దక్షిణ మూర్తి, ప్రవీణ్ ద్వారా నిత్యావసర సరుకులు (రేషన్) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్లాప్ - టిస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.రమేష్ మాట్లాడుతూ నిరుపేదలైన లెప్రసీ కుటుంబాలకు ఇలాంటి సంస్థల ద్వారా సహాయ సహకారాలు అందాలని అన్నారు. ట్రస్ట్ సభ్యులకు రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు యం.సామెల్ వి.డోమ్ నిక్ రహిమతుల్లా జె.పుల్లయ్య, అమ్రుత్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు బాపు బాటలో సత్య శోధన పాదయాత్ర


- **గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి**
- **ముఖ్య అతిథిగా పాల్గొన నున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**



**హైదరాబాద్, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ ఆధ్వర్యంలో బాపు బాటలో సత్యశోధన పాదయాత్ర డాక్టర్ విజయ్ కుమార్ గాంధీ సిద్ధాంతాల ప్రచారం కోసం చేనేత వస్త్రధారణ ప్రోత్సహించడం, స్వదేశీ వైద్యము, సేంద్రియ వ్యవసాయం, ప్రకృతి, పర్యావరణం, జీవవైవిద్యాన్ని కాపాడుట మొదలైన గాంధీ సిద్ధాంతాల ప్రచారం కోసం అలంపూర్ నుండి అచ్చంపేట ఉమామహేశ్వర వరకు 100 రోజులు 1000 కి.మీ నిర్వహించ తలపెట్టిన పాద యాత్రను విజయవంతం చేయాలని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యనాల ప్రభాకర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ ఈ యత్ర నేటి మంగళవారం గద్వాల్ జిల్లా కేంద్రం చేరుకుంటుందని తెలిపారు. స్థానిక గాంధీ చౌక్ నుంచి అంబేద్కర్ చౌక్ వరకు 200 మంది విద్యార్థులచే గాంధీ వేషధారణతో ఉదయం 10 గం.లకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ అధ్యక్షులు రాజు సాగర్, ప్రధాన కార్యదర్శి హన్మి రెడ్డి, ఎన్.టీ.ఎస్.ఎఫ్ అధ్యక్షులు పాల్వాయి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి కొండాపురం ప్రతాప్, మోటివేషనల్ స్పీకర్ ఈశ్వర్, ఆంజనేయులు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## రోడ్డుపై ధాన్యం ఆరబోసిన యజమానిపై కేసు

**రహదారిపై ధాన్యం కారణంగా జరిగిన ప్రమాదంలో వ్యక్తి మృతి**



**సిరిసిల్ల, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** ఈ సందర్భంగా పట్టన సి.ఐ మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణంలోని వెంకటాపూర్ నుండి రగుడు వరకు గల బైపాస్ రోడ్డుపై రైతులు వరి ధాన్యం కుప్పలను పోయడం వలన బైపాస్ రోడ్డు వెంట వెళ్ళు వాహనదారులు ఇబ్బందులకుగురవుతున్నాయని, రాత్రి సమయంలో వేముల రాజశేఖర్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై పెద్దూరు నుండి బైపాస్ రోడ్డుపై చంద్రంపేటకు వస్తుండగా పెద్ద బోనాల చిన్న బోనాల మధ్యలో బైపాస్ రోడ్డుపై పోసిన వరిధాన్యం కుప్పను ఢీకొని ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడని అతని అన్న వేముల రమేశ్ ఫిర్యాదు మేరకు రోడ్డుపై వరి ధాన్యము కుప్పం పోసిన సరుగు భాస్కర్ అనునతనిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. కొందరు పండించిన ధాన్యాన్ని రోడ్లపై పోసి నూర్పిడి చేయడం, ఆరబెట్టుకోవడం వంటివి చేస్తుంటారు. అయితే నిత్యం వాహనాలు తిరిగే రోడ్లపై ధాన్యాన్ని నూర్పిడి చేయడం వల్ల రాత్రి సమయాల్లో వాటిని గ్రహించలేక ప్రమాదాలు సంభవిస్తున్నాయి, కాబట్టి రైతులేవ్వరు రోడ్డుపై వరి ధాన్యాన్ని అరోబోసి ప్రమాదాలకు కారణం కావద్దని కోరారు. రోడ్డుపై ఆరబెట్టినా ధాన్యం కారణంగా ప్రమాధాలు జరిగి వాహనదారులు మరణించిన, గాయపడిన అట్టి యజమానిపై చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## ఎగ్జిబిషన్ ఎంట్రీ ఫీజు దోపిడీనీ అరికట్టాలి



**కడప, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** ప్రొద్దుటూరు ఎగ్జిబిషన్ వారిపై చర్య తీసుకోవాలి అని కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చిన అనంతరం డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం డేవిడ్ రాజ్ మాట్లాడుతూ ప్రొద్దుటూరులో ఉన్న ఎగ్జిబిషన్ వారు ఎంట్రీ ఫీజు పేరుతో నియమ నిబంధనలకు విరుద్ధంగా ప్రజల వద్ద నుంచి దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు. వేలంపాటలో ఫీజు 25 రూపాయలు వసూలు చేయాలి అని చెప్పిన ఎగ్జిబిషన్ యాజమాన్యం వారు తమ ఇష్టం వచ్చినట్లు ఎంట్రీ ఫీజు 100 రూపాయిలు ప్రజల వద్ద నుంచి తీసుకొని దోచుకుంటున్నారని తెలిపారు. ప్రొద్దుటూరు కమిషనర్ కి ఫిర్యాదు చేసిన కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని దసరా రోజు తర్వాత రోజు అక్రమంగా ఎంట్రీ ఫీజు వసూలు చేశారని తెలిపారు. ప్రభుత్వం తిరిగి ఎగ్జిబిషన్ వారి వద్ద నుంచి ప్రజల వద్ద నుంచి అక్రమంగా అన్యాయంగా దోపిడి చేసిన డబ్బులు తిరిగి వసూలు చేయాలని డిమాండ్ చేశారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వమే ఎక్సిబిషన్ నడవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోహన్, సమాద్, పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులకు సత్వర పరిష్కారం



**ములుగు, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇచ్చి వెంటనే పరిష్కరించాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ హాలులో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను కలెక్టర్ దివాకర టీఎస్,అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇన్చార్జి సంపత్ రావు, ఆర్డీవో కె.సత్యపాల్ రెడ్డితో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి ప్రజా దర్బార్ కు సంబంధించిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పరిష్కరించాలని పేర్కొన్నారు. అంతేకాకుండా వారం వారం వస్తున్న దరఖాస్తులపై శ్రద్ధ చూపాలని సూచించారు. కాగా ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలో ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కారం అంశంపై శాఖలు, మండలాల వారిగా కలెక్టర్ సమీక్షించారు. మండలాల్లో పెండింగ్ లో ఉన్న సమస్యలు, వాటికి గల కారణాలు, వాటిని పరిష్కరించేందుకు సిద్ధం చేసుకున్న ప్రణాళిక వివరాలు కలెక్టర్ తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్లో ఉన్న దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఎం అండ్ హెచ్ ఓ.అప్పయ్య, డిసిఓ. సర్దార్ సింగ్, డిఇఓ.పాణి ని, డిపిఓ.దేవ్ రాజ్, డి.డబ్ల్యు ఓ.శిరీష, డిసీ.ఎస్ఓ.షాఫైజుల్ హుస్సేనీ, డిఏఓ.సురేష్ కుమార్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మొగిలయ్యకు రాచకొండ సిపి హామీ

**పద్మశ్రీ మొగులయ్య భూమిపై కబ్జా కోరుల కన్ను**



మల్కాజిగిరి, అక్టోబర్ 14 (నిఘా న్యూస్): పద్మశ్రీ కిన్నెర మొగులయ్యకు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన భూమికి సంబంధించిన ప్రహరీ గోడలను గత నాలుగు రోజుల క్రితం గుర్తు తెలియని దుండగులు కూల్చారు. దీనిపై మొగులయ్య వెంటనే హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత శ్రీ దర్శనం మొగులయ్యకు తెలంగాణ ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా, హయత్ నగర్ మండలం, భాగ్ హయత్ నగర్ సర్వే నెం.159 లో 600 గజాల భూమిని మంజూరు చేయడం జరిగింది. ప్లాట్ కు చుట్టూ నిర్మించుకున్న ఫ్రీ కాస్ట్ గోడను దుండగులు కూల్చిన విషయంపై సోమవారం మొగులయ్య రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ను ఎల్ బి నగర్ క్యాంపు కార్యాలయంలో కలిసి సమస్య వివరాలను తెలిపారు. భూమి పరిరక్షణకు పూర్తి బాధ్యత తీసుకొంటామని ఈ సందర్భంగా సిపి హామీ ఇచ్చారు. ఆనంతరం కమీషనర్ మొగులయ్యని గౌరవ పూర్వకంగా సత్కరించారు. వెంటనే హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా తక్షణమే స్పందించిన అధికారులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఈ విషయంపై రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఈ కేసులో తదుపరి విచారణ చేసి గుర్తుతెలియని నేరస్థులను పట్టుకొని చట్టరీత్యా తగిన చర్యలు తీసుకుంటామని కమీషనర్ హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ మనోహర్, హయత్ నగర్ సిఐ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వాస్తుశిల్పికి సృజన అవశ్యం

**గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థులకు ఐఐఐడీ నిపుణుల ఉద్బోధ**



పటాన్ చెరు, అక్టోబర్ 14 (నిఘా న్యూస్): నిర్మాణ రూపకల్పన (ఆర్కిటెక్చరల్ డిజైన్)లో విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మకత, ఆవిష్కరణలు అవశ్యమని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ ఇంటీరియల్ డిజైనర్స్ (ఐఐఐడీ) నిపుణులు అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్, హైదరాబాద్ విద్యార్థులు ఇటీవల లఖోటియా కాలేజ్ ఆఫ్ డిజైన్ లో ఐఐఐడీ నిర్వహించిన ఐత్రీ సిరీస్ ఐదవ ఎడిషన్ లో పాల్గొన్నారు. ఆర్కిటెక్చర్ విద్యార్థులు, అనుభవజ్ఞులైన నిపుణుల మధ్య వారధిగా ఈ కార్యక్రమం పనిచేయడమే గాక, వారి నుంచి నేర్చుకోవడానికి, నిపుణులతో కొంత సమయం గడపడానికి తోడ్పడింది. నవీన్ పానుగంటి. షమిలా మీరన్, అమిత్ షాలతో సహా పేరొందిన ఆర్కిటెక్ట్ లు తమ వృత్తిపరమైన ప్రయాణాలు, డిజైన్ మెళకువలను విద్యార్థులతో పంచుకున్నారు. తరువాతి తరం వాస్తుశిల్పులను ప్రేరేపించడం, విద్యావంతులను చేయడం, ప్రాముఖ్యతను వారు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు లేవనెత్తిన పలు సందేహాలకు వారు వివరణాత్మక జవాబులిచ్చి ఆకట్టుకున్నారు. అంతే కాక, గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థులకు ఐఐఐడీ విద్యార్థి సభ్యత్వ ధృవీకరణ పత్రాలను ఇవ్వడం విశేషం. ఆర్కిటెక్చరల్ ఎడ్యుకేషన్, ప్రొఫెషనల్ ఎదుగుదల, రెండింటినీ ప్రోత్సహిస్తూ ఐఐఐడీ, గీతం ఆర్కిటెక్చర్ స్కూలు మధ్య కొనసాగుతున్న సహకారంలో ఇదో మైలురాయిగా నిలిచిపోనుంది. విద్యార్థులు, నిర్మాణ సంస్థల మధ్య సంబంధాలను పెంపొందించడంలో ఇది మరో విజయవంతమైన చొరవగా గుర్తించబడింది.

## మాజీ వైస్ ఎంపిపిని పరామర్శించిన ఎమ్మెల్యే



**అబ్దుల్లాపూర్ మెట్, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** అబ్దుల్లాపూర్ మెట్ మండల్ మాజీ వైస్ ఎంపీపీ కొలన్ శ్రీధర్ రెడ్డి గత నాలుగు రోజుల నుండి ఆరోగ్యం బాగలేక యశోద హాస్పిటల్ లో చేకిత్స చేయించు కుంటున్న విషయం తెలుసుకొని అక్కడికి వెళ్లి వారిని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మాల్ రెడ్డి రంగారెడ్డి పరామర్శించారు. అనంతరం వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కర్ చారి, మాజీ సర్పంచ్ లు ఇరుగు చిత్తారి, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండల్ రెడ్డి కళ్లెం లింగరెడ్డి, రాము యాదవ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 19 లోపు... వైద్య కళాశాలలో పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం



**ఖమ్మం, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ వైద్య కళాశాలలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్,ఇతర పోస్టులకు తాత్కాలిక ప్రాతిపదికన పని చేయడానికి అర్హత గల వారు అక్టోబర్ 19 లోపు దరఖాస్తు చేసుకోవాలని వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వర్ రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.5 అసిస్టెంట్ ప్రొఫెసర్ లు (రేడియో డయాగ్నోసిస్, ఫార్మకాలజీ,కమ్యూనిటీ మెడిసిన్, ఎమర్జెన్సీ మెడిసిన్,రెస్పిరేటరీ మెడిసిన్),ఐసీయూ సేవలు అందించగల 5 సీఏఎస్ స్పెషలిస్ట్ (అనస్థిషియా, 2 జనరల్ మెడిసిన్,2 పల్మనరీ మెడిసిన్) పోస్టులను కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేయుటకు నిర్ణయించామని అన్నారు. అర్హులైన అభ్యర్థులు అక్టోబర్ 15 నుంచి అక్టోబర్ 19 సాయంత్రం 5 గంటల లోపు ఆన్ లైన్/ఆఫ్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని,అక్టోబర్ 21న ఇంటర్వ్యూ ద్వారా పోస్టులలో నియమించడం జరుగుతుందని, విద్యార్హతలు, నియమ నిబంధనలు ఖమ్మం జిల్లా వెబ్ సైట్ https://khammam.telangana.gov.in లేదా ప్రభుత్వ వైద్య కళాశాల వెబ్సైట్ https://gmckhammam.org నందు సంప్రదించాలని ప్రిన్సిపాల్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రి

**రాయచోటి, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** లక్కిరెడ్డిపల్లె మండలం, దేవలంపల్లి గ్రామంలో సోమవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పల్లెపండుగ పంచాయతీ వారోత్సవాలు రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. సోమవారం శంకుస్థాపనలు చేసిన పనులన్నీ వచ్చే సంక్రాంతి పండుగ లోగా పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



మురుగునీటి కాలువలపై..

# అక్రమ నిర్మాణాల తొలగింపునకు చర్యలు

**తిరుపతి మున్సిపల్ కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులు ఆదేశించారు. సోమవారం తెల్లవారుజాము నుంచి వర్షాలు పడుతుండడంతో నగరంలోని పలు ప్రాంతాల్లో ప్రధాన మురుగునీటి కాలువలు, ముఖ్యంగా పేరూరు చెరువు నుండి నీరు వచ్చే ప్రాంతాలను, నగరంలో కపిలతీర్థం, మాల్వాడి గుండం నుండి నీరు వెళ్లే ప్రాంతాలను, లోతట్టు ప్రాంతాలైన కోరమేనుగుంట, గొల్లవానిగుంట, జీవకోన ప్రాంతాలను ఇంజినీరింగ్, హెల్త్, టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్ అధికారులతో కలసి పరిశీలించారు. నగరంలో ఎక్కడా వర్షపు నీరు నిలవకుండా సజావుగా వెళ్లేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. పేరూరు, కపిలతీర్థం, మాల్వాడి గుండం నుండి నీరు నగరంలోని ఎక్కువ రావడంతో నీరు నిలిచిపోతున్నాయని గతంలో జరిగిన సంఘటనలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తుఫాను కారణంగా భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. మురుగు కాలువల్లో వర్షపునీరు నిలవకుండా, రోడ్లపైకి నీరు రాకుండా ఎప్పటికప్పుడు చెత్త తొలగించాలని అధికారులను ఆదేశించారు. నీరు సజావుగా వెళ్లేలా తగు చర్యలు చేపట్టాలని అన్నారు. కపిలతీర్థం, మాల్వాడి గుండం ప్రధాన కాలువలతో పాటు పలు ప్రాంతాల్లో కాలువలపై అక్రమంగా నిర్మించిన నిర్మాణాలు తొలగింపుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అధికారులు మీ ప్రాంతాల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులూ రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. పాన్ చెరువులో అక్రమంగా నిర్మాణాలు ఉన్నాయని చెప్పడంతో పరిశీలించారు. అక్రమ నిర్మాణాలను సర్వే చేసి అక్రమ నిర్మాణాలు ఐతే తొలగించాలని అధికారులను ఆదేశించారు. గత



నెలలోనే ప్రధాన కాలువలను శుభ్రం చేయడం వలన కొంత మేరకు నీరు సజావుగా వెళుతున్నాయని, కాలువల్లో చెత్త లేకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు తొలగించాలని అన్నారు. పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని అన్నారు. హెల్త్, ఇంజినీరింగ్,టౌన్ ప్లానింగ్ అధికారులు సమన్వయం చేసుకుని అన్ని పనులు సజావుగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కాగా తెల్లవారుజాము నుండే జేసిబి లు, ట్రిప్పర్లతో కాలువల్లో చెత్త తొలగించారు. కమిషనర్ వెంట ఆర్డీవో రామ్మోహన్, నగరపాలక సంస్థ సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్ ఇరిగేషన్ ఎస్.ఈ. శివారెడ్డి, అర్బన్ రూరల్ తహసీల్దార్లు భాగ్యలక్ష్మి, రామాంజులు నాయక్ మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, సిపిఓ. దేవి కుమారి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు మహేష్, రమణ, లలిత ఏసిపిలు రమణ, బాలాజీ, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, ఇరిగేషన్, రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.



మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకల సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ ను కలిసిన మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే శ్యామకూర మల్లారెడ్డి, వివాహానికి రావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు.

*-మల్కాజిగిరి, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):*

## పరంధాములుకు ఘన నివాళులు



**తాండూరు, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** తాండూరు పట్టణ కేంద్రంలోని సాయి తరుణ్ ఆసుపత్రి అధినేత డాక్టర్ జయప్రసాద్ తండ్రి పరంధాములు ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైనారు. ఈ సందర్భంగా డాక్టర్ జయప్రసాద్ తాండూరు పట్టణ కేంద్రంలోని వారి నివాసంలో ద్వాదశ దిన కర్మ కార్యక్రమం నిర్వహించారు. ద్వాదశ దిన కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, జిల్లా పరిధిలోని డాక్టర్లు, వైద్య సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని పరంధాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## కోడె మొక్కులు చెల్లించుకున్న మంత్రి సురేఖ

**మంత్రికి స్వాగతం పలికిన ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్, ఎస్పీ**





**వేములవాడ, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** ప్రసిద్ధ శైవ క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని రాష్ట్రమంత్రి కొండ సురేఖ దేవాదాయ శాఖ మంత్రి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ పుష్పగుచ్ఛం అందించి సాదర స్వాగతం పలికారు, అనంతరం ఆలయ పోలీసుల గౌరవ వందనాన్ని మంత్రి స్వీకరించారు. అనంతరం దేవాలయ అధికారులు దేవాలయంలో కొండ సురేఖకి వేదమంత్రాలతో స్వాగతం పలికారు. ఆమె ఆలయంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శించుకుని కోడె మొక్కును చెల్లించారు తర్వాత బద్ది పోచమ్మ తల్లికి బోనం సమర్పించారు.

## అనాధాశ్రమాన్ని ప్రారంభించిన మంత్రి



**రాయచోటి, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** రాయచోటి పట్టణంలోని తిరుపతి నాడు కాలనీ నందు నూతనంగా ఏర్పాటు చేసిన అనాధాశ్రమాన్ని సోమవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్చన స్కూల్ అధినేత మదన్మోహన్ రెడ్డి ఎంతోమంది అనాధలకు ఆశ్రయాన్ని కలిగిస్తూ అనాధాశ్రయాన్ని ఏర్పాటు చేయడం ప్రతి ఒక్కరు ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. మదన్మోహన్ రెడ్డి భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు మదన్ మోహన్ రెడ్డికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను బాధితుల కోసం హెల్ప్ లైన్ ను సద్వినియోగం చేసుకోండి



**తిరుపతి, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వలన కురిసే వర్షాలకు మీకు ఎటువంటి ఇబ్బందులు కలిగినా హెల్ప్ లైన్ నంబర్ 0877 2256766 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ప్రజలను కోరారు. తుఫాను బాధితుల సహాయం కోసం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ సెంటర్ ను సోమవారం కమిషనర్ పరిశీలించారు. ఇప్పటి వరకు ఎన్ని కాల్స్ వచ్చాయి, ఎంతమంది పనిచేస్తున్నారు. ఫిర్యాదులు ఏ విధంగా నమోదు చేస్తున్నారు, తదితర విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తుఫాన్ వలన కురిసే వర్షాల వలన ఎటువంటి ఇబ్బందులున్నా హెల్ప్ లైన్ 0877 2256766 కు కాల్ చేసి తెలపాలని అన్నారు. ఇప్పటికే అన్ని ప్రాంతాల్లో తమ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారని అన్నారు. ప్రజలు కూడా తమ వంతు బాధ్యతగా వ్యవహరిస్తే తుఫాన్ ఇబ్బందుల నుండి బయట పడవచ్చునని అన్నారు. ప్రజలు హెల్ప్ లైన్ సదుపాయాన్ని వినియోగించుకోవాలని అన్నారు. కమిషనర్ తో పాటు అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, మేనేజర్ హాసీమ్, తదితరులు ఉన్నారు.

## ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి



**మండల అభివృద్ధి అధికారి విజయ్ కుమార్**

**తాండూరు, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** మండల పరిధిలోని ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే ప్రతి సోమవారం బషీరాబాద్ మండల కేంద్రంలోని మండల అభివృద్ధి కార్యాలయంలోని సమావేశపు మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల అభివృద్ధి అధికారి విజయ్ కుమార్ కోరారు. సోమవారం మండల అభివృద్ధి అధికారి విజయ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మండల తహసీల్దార్వై.వెంకటేష్తోపాటు,వివిధమండలస్థాయిఅధికారులు పాల్గొన్నారు.

## నరకాసుర వధకు సౌకర్యాలు కల్పిస్తామన్న జిల్లా కలెక్టర్



**వరంగల్, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని ఉరుసు గుట్ట కుడా ప్రాంగణంలో ఈనెల 30వ తారీఖున దీపావళి పండుగ సందర్భంగా జరుగు నరకాసుర వద ఉత్సవాలకు అన్ని విధాల సదుపాయాల కల్పించాలని సోమవారం నరకాసుర వద ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మరుపల్ల రవి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం నరకాసుర వద ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మరుపల్ల రవి మాట్లాడుతూ నరకాసుర వద ఉత్సవాలను తిలకించడానికి దాదాపు 20 వేల మంది ప్రజలు హాజరవుతారని ఉర్సు గుట్ట వద్దగల కుడా ప్రాంగణంలో పెద్ద ఎత్తున విద్యుత్తు ఆధునిక సౌండ్ సిస్టంలతో పాటు ఇతర సౌకర్యాలు కల్పించాలని అధ్యక్షులు మరుపల్ల రవి జిల్లా కలెక్టర్ ని కోరగా కలెక్టర్ స్పందిస్తూ సంబంధిత అధికారులకు తెలియపరచి ఏర్పాట్లు చేయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శతపతి శ్యామల రావు సహాయ కార్యదర్శి ఆవు నూరి రామ్మూర్తి సంయుక్త కార్యదర్శి వనం కుమార్ సభ్యులు దూడ కొమురెల్లి అన్న కుమారస్వామి తౌటం నరసింహ గౌడ్ రామ్ ఉన్నారు.

## ఈ నెల 17 నాటికి.. తిరుపతి జిల్లా విజన్ డాక్యుమెంట్ సిద్ధం



**జిల్లా కలెక్టర్ డాక్టర్.ఎస్.వెంకటేశ్వర్**

**తిరుపతి, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ తయారీ నేపథ్యంలో రాష్ట్ర గ్రోత్ రేట్ 15 శాతం పైన ఉండేలా గ్రోత్ ఇంజన్లతో ప్రతి జిల్లా ప్రణాళికలు తయారు కావాలని రాష్ట్ర చీఫ్ సెక్రటరీ నీరబ్ కుమార్ ప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో జూమ్ కాన్ఫరెన్స్ ఏపీ సెక్రటేరియట్ నుండి నిర్వహించగా జిల్లా కలెక్టరేట్ నుండి తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్.ఎస్.వెంకటేశ్వర్ సంబంధిత అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఎస్ కు కలెక్టర్ వివరిస్తూ రాబోవు 5 సం.ల కు సంబంధించిన మండల విజన్ డాక్యుమెంట్ పూర్తి అయిందని, జిల్లా హెచ్ఓడి లు అందచేసిన విజన్ ప్రణాళికలను జిల్లా విజన్ డాక్యుమెంట్ తయారు చేయుట కోసం క్రోడీకరించుట పురోగతిలో ఉందని తిరుపతి జిల్లా విజన్ డాక్యుమెంట్ ఈ నెల 17 నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. జిల్లాలోని పలు కేటగిరీలకు చెందిన ప్రజానీకం వారు స్వర్ణాంధ్ర 2047 సంబంధించి ఫీడ్బ్యాక్ పంపడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రణాళికా అధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పల్లె పండుగలో అభివృద్ధి పనులకు భూమిపూజ



**ప్రొద్దుటూరు, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలలో భాగంగా సోమవారం మండల పరిధిలోని చౌటపల్లె గ్రామానికి ప్రభుత్వం నుండి గ్రామ పంచాయితీ అభివృద్ధికి విడుదలైన 28.34 లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు భూమిపూజ కార్యక్రమంతో ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం పూర్తిగా విస్మరించిన పంచాయతీల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలు నిర్వహించి, అభివృద్ధి పనులకు అంచనా వేసి వెంటనే నిధులు మంజూరు చేయించి, పనులను ప్రారంభించేందుకు భూమి పూజ నిర్వహించామని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మార్తల ఈశ్వరమ్మ, లక్ష్మిరెడ్డి, రమణారెడ్డి, పంచాయితీ అధికారులు పాల్గొన్నారు.



పట్టణంలో ఓ ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మేడా పీరయ్య అనే వ్యక్తి ప్రమాదంలో కాలు కు చికిత్సకు అవసరమై రక్తాన్ని చల్లా రాజగోపాల్ యాదవ్ యువశక్తి సభ్యులు నల్లం రవిశంకర్ ను ఓ పాజిటివ్ రక్తం కోసం వ్యక్తి కుటుంబ సభ్యులు సంప్రదించగా ఆయన స్పందించి చౌటపల్లి గ్రామానికి చెందిన మోపురి ఉదయ్ కుమార్ రెడ్డి ద్వారా రక్తదానం చేయించారు.

*-ప్రొద్దుటూరు, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):*

## ప్రపంచ తెలుగు సాహితీ కళా జాతరకు ఆహ్వానం



**వరంగల్, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** ప్రపంచ తెలుగు సాహితీ కళా జాతర 140వ జాతీయ శతాధిక కవి సమ్మేళనం తాడేపల్లిగూడెం ఆంధ్ర ప్రదేశ్ వారు నిర్వహించే ప్రపంచ తెలుగు సాహితీ కళా జాతరలో పాల్గొనవలసిందిగా పాల కుమారస్వామి (రవి)కి ఆహ్వానం పంపించడం తనకెంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. వృత్తిరీత్యా ప్రైవేట్ ఉపాధ్యాయుడిగా పని చేస్తూనే ప్రవృత్తి రీత్యా సామాజిక విశ్లేషణలతో ఆర్టికల్ రాస్తున్నందుకు గాను తనను ఎన్నిక చేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈనెల తేదీ 19 మధ్యాహ్నం నుండి 20 సాయంత్రం వరకు పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం బుద్దాల కన్వెన్షన్ వేదికగా రెండు రోజులు నిరంతర సాహితీ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. తన ఆహ్వానానికి సహకరించిన నిర్వహకులు కత్తిమండ ప్రతాప్, శ్రీ కళా వేదిక అంతర్జాతీయ చైర్మన్ ప్రపంచ తెలుగు సాంస్కృతిక అకాడమీ, డాక్టర్ టి పార్థసారథి కళావేదిక జాతీయ కార్యదర్శి, కొల్లి రమావతి జాతీయ కన్వీనర్, అంతర్జాతీయ సమన్వయకర్త లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.



**మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిలను సోమవారం రాష్ట్ర అంబేద్కర్ జై భీమ్ సేవా సంఘం అధ్యక్షులు బక్క నరేందర్, మేడ్చల్ మండల ప్రధాన కార్యదర్శి ఏర్పుల హరిలు వారి నివాసంలో వేరువేరుగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్చం అందజేసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.**

*-మేడ్చల్, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):*

## దుర్గామాత శోభాయాత్రలో ఎమ్మెల్యే జీఎంఆర్



**పటాన్ చెరు, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** శ్రీ దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని పటాన్ చెరు డివిజన్ పరిధిలోని గొనెమ్మ బస్తీ, రామేశ్వరం బండ, జిహెచ్ఎంసి కాలనీలలో ఏర్పాటు చేసిన దుర్గామాత శోభాయాత్రలలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కరుణ కటాక్షాలతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ అంతి రెడ్డి, గుండమొళ్ళ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ రావును కలిసిన బిఆర్ఎస్ నేతలు



**పటాన్ చెరు, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** దసరా పండుగ సందర్భంగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును పటాన్ చెరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు కలిశారు. బీఆర్ఎస్ నేత వెన్నవరం ఆదర్శ్ రెడ్డి, రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య యాదవ్ పాటు నియోజక వర్గానికి చెందిన బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు హరీష్ రావును కలిసి దసరా పండుగా శుభాకాంక్షలు తెలిపారు. శాలువను కప్పి హరీష్ రావును సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకటేశం గౌడ్, కుమార్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జిన్నారం మండల అధ్యక్షుడు రాజేష్, తొంట కృష్ణ కాంత్, తదితరులు పాల్గొన్నారు.

## మొగిలిపాకలో ఘనంగా దుర్గాదేవి శోభాయాత్ర



**వలిగొండ, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించిన మొగిలిపోక గ్రామానికి చెందిన డైమండ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి హాజరైనారు. వారికి డైమండ్ యూత్ అసోసియేషన్ వారు ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. అనంతరం దుర్గా దేవి శోభాయాత్రని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డైమండ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు సభ్యులు గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని దుర్గాదేవి శోభయాత్రను ఘనంగా నిర్వహించారు.

## వేములవాడ ఏజీపీగా భాను కృష్ణ



**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** వేములవాడ పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో పుప్పాల భానుకృష్ణ ను అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు న్యాయ శాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. మూడేళ్ల కాలం పాటు భాను కృష్ణ ఏజీపీగా కొనసాగుతారు. ప్రభుత్వం తరపున సివిల్ కేసులను ఆయన వాదిస్తారు.

### మధుకాన్ షుగర్స్ లో..

# ఘనంగా అయ్యప్ప మహాపడి పూజ

**ఖమ్మం, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** జిల్లా లోని నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం గ్రామంలోని మధుకాన్ షుగర్స్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌లో సోమవారం అయ్యప్ప మహాపడి పూజ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, నామ సోదరులు నామ రామారావు, నామ శీతయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం మధుకాన్ షుగర్స్ ఎండీ నామ కృషయ్య స్వామి నేతృత్వంలో, పాక తిల్లం నారాయణ నంబూద్రి గురుస్వామి ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛరణల మధ్య గణపతి, సుబ్రహ్మణ్యం, అయ్యప్పస్వామికి పుష్పాలంకరణ పూజలు వైభవంగా నిర్వహించారు. పెద్ద మండపాలు పుష్పాల అలంకరణ, విద్యుత్ కాంతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. స్వామి వారి పడిపూజకు హాజరైన గాయకుడు జి.శ్రీనివాస్ కుమార్(డప్పు శ్రీను గురు స్వామి) ఆలపించిన అయ్యప్ప స్వామి పాటలు భక్తులందరినీ ఆకట్టుకున్నాయి. స్వామియే శరణం అయ్యప్ప, శరణం శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో రాజేశ్వరపురం మార్మోగింది. ఈ మహాపడి పూజ



మహోత్సవానికి పెద్దఎత్తున అయ్యప్ప భక్తులు, స్వాములు హాజరై అయ్యప్ప నామస్మరణ, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. అనంతరం స్వామి వారికి ప్రసాదం పంపిణీ చేసి పూజా కార్యక్రమాలను



ముగించారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరావు మాట్లాడుతూ అయ్యప్పస్వామి దీక్ష ఎంతో పవిత్రమైనదని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించే స్వాములుకు దైవానుగ్రహం ఎప్పుడూ ఉంటుందన్నారు.

## మధిర ఫ్లైఓవర్ బ్రిడ్జి మరమ్మత్తులు ప్రారంభం



**మధిర, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** బిఆర్ఎస్ పాలనలో మధిర రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై ప్రమాదాలు జరగకుండా బ్రిడ్జి మరమతులు చేయాలని ప్రజలు వేడుకున్న ఆనాటి పాలకులు పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్. సోమవారం ఫ్లైఓవర్ బ్రిడ్జి మరమ్మతులు ప్రారంభమయ్యాయి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రయాణికుల ఇబ్బందులు చూసి బ్రిడ్జి మరమ్మతులు చేసేటందుకు 70 లక్షల రూపాయలు నిధులను కేటాయించారని తెలిపారు. బ్రిడ్జి మరమ్మతులు ప్రారంభమయ్యాయి అన్నారు. ఇకపై వాహనదారులకు ఎటువంటి ఇబ్బంది ఉండబోదన్నారు. కార్యక్రమంలో కర్నాటి రామారావు, నిడమానూరు వంశీకృష్ణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అద్దంకి రవికుమార్, మాజీ సర్పంచ్ పులిబండ్ల చిట్టిబాబు,బిట్ర ఉద్దండయ్య, జింకల కోటేశ్వరరావు, తలుపుల వెంకటేశ్వర్లు, సంపసాల రామకృష్ణ, పుట్టా పుల్లారావు, షన్ను తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**వరంగల్, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** జెడ్పిహెచ్ఎస్ భాంజీపేట మండలం నర్సంపేట నందు 2007-2008 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు అప్పటి ఉపాధ్యాయులు, విద్యకమిటీ చైర్మన్ గోపు మమత ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు కోడెం ఈశ్వర మూర్తి అధ్యక్షతన వహించారు దాదాపుగా 16 సంవత్సరాల కిందట విద్యాభ్యాసాన్ని కొనసాగించి ఎస్ఎస్సి ఉత్తీర్ణతను సాధించిన విద్యార్థులంతా కలిసి వారి పూర్వ జ్ఞాపకాలు వారికి పాఠశాలతో, ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. గత విద్యార్థి దశ నుంచి వారి వైవాహిక జీవితం, ఆలనా పాలనా, విద్యాభ్యాసాలు,వారి జీవితంలో నేలదొక్కుకున్న విధానం తదితర అంశాలు ఒకరినొకరు పంచుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాగిత యాకయ్య కుంచారపు రాంరెడ్డి మహమ్మద్ మస్తాన్ అంకేశ్వరపు కుమారస్వామి రాపాల అశోక్, అంబిరరూ సోమయ్య, ,విద్యార్థులు రాజేందర్ ఆలీ ,బి. అనిల్ సుమన్, నాగరాజు,ఎం. అనిల్ ,రాజు సందీప్, మధుకర్, భాస్కర్, మానస ,నవత ,సునీత, కల్పన ,రజిత ,లావణ్య, సలేంద్ర, మమత, దివ్యశ్రీ, అనూష ,తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కిషన్ రెడ్డిని సన్మానించిన నేతలు



**వరంగల్, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని గొర్రెకుంట లోని బిజెపి జిల్లా కార్యాలయంలో సోమవారం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఖమ్మం ఉమ్మడి జిల్లా కేంద్రమంత్రి గంగవరం కిషన్ రెడ్డి నీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రదీప్ రావు వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నే రవీందర్ కేంద్ర మంత్రి కిషన్ కిషన్ రెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్ కొండేటి శ్రీధర్ ఆరూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లి పండగలో మంత్రి మండిపల్లి



**రాయచోటి, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. పల్లె పండుగ వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం నుంచి అన్నమయ్య జిల్లాలో భారీ వర్షం పడుతున్నప్పటికీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పలు అభివృద్ధి కార్యక్రమాలలో మంత్రి పాల్గొంటూ ముందుకు సాగుతున్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఐదేళ్ల నిర్లక్ష్యానికి గురైన గ్రామాల అభివృద్ధికి నేడు పల్లెపండుగ కార్యక్రమం ద్వారా గ్రామాలలో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా 4,500 కోట్లతో 30 వేల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం జరుగుతుందన్నారు. దీంతో పలు గ్రామాలలో సందడి వాతావరణం నెలకొందన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో గ్రామాలలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, వీధి దీపాలు, మంచినీటి సమస్య పరిష్కరించి గ్రామాలను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.

## ఒక్కరోజే 200 కోట్ల మద్యం అమ్మకాలు

### దసరా పండగతో పెరిగిన అమ్మకాలు

**హైదరాబాద్, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** దసరా పండుగ నేపథ్యంలో తెలంగాణలో జోరుగా మద్యం అమ్మకాలు కొనసాగాయి. రాష్ట్రంలో దసరా మద్యం అమ్మకాలు రూ. 1100 కోట్లు దాటాయి. ఈ నెల 11న ఒక్కరోజే రూ.200.44 కోట్లు, 10న రూ.152 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. అక్టోబర్ 1 నుంచి 10 వరకు రూ.852.40 కోట్ల విలువైన మందు అమ్ముడైనట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. బార్లు, మద్యం దుకాణాలతో పాటుగా పబ్ లలోనూ అమ్మకాలు పెరిగాయి. దీంతో సర్కార్ ఖజానాకు మద్యం భారీగా ఆదాయం తెచ్చి పెట్టింది. మద్యం అమ్మకాల్లో ఎప్పటిలాగే హైదరాబాద్ అగ్రస్థానంలో నిలిచింది. ÷రీష్ట్రంలో 2 వేల 260 మద్యం దుకాణాలు, 1,171బార్లు, రెస్టారెంట్లు ఉన్నాయి. వీటితో పాటుగా పబ్బుల్లోనూ మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయి. దసరాకు ముందు నుంచే మొదలైన మద్యం కిక్కు శని, ఆదివారాల్లో పీక్స్‌కు చేరింది. సెప్టెంబర్ 30 వరకు 2 వేల 838 కోట్ల అమ్మకాలు జరగ్గా, అక్టోబర్ నెల ప్రారంభం నుంచి 11వ తేదీ వరకు రూ 1,100 కోట్ల మేర విలువైన 10 లక్షల 44వేల కేసుల మద్యం అమ్మకాలు జరిగినట్లు ఆబ్కారీ అధికారులు చెబుతున్నారు. 10 రోజులవ్యవధి లోనే 17 లక్షల 59 వేల బీర్లు అమ్ముడుపోయాయట. మద్యం అమ్మకాల్లో ఉమ్మడి రంగారెడ్డి టాప్‌లో ఉండగా ఉమ్మడి కరీంనగర్, నల్లగొండ, వరంగల్ జిల్లాలు తర్వాతి మూడు స్థానాల్లో ఉన్నాయి.



**రాయచోటి నియోజకవర్గం కరిమి రెడ్డి గారి పల్లె గోరాన్ చెరువు గ్రామం గాలివీడు మండలం కరిమిరెడ్డిగారిపల్లె మండెం శివశంకర్ నూతన గృహప్రవేశ వేడుకల్లో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు గారు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.**

*–రాయచోటి, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):*

# తిరుమలలో సిఫారసు లేఖల రద్దు..?

- బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావం
- తిరుమలలో ముందస్తు జాగ్రత్తలపై సవిరీక్ష

**తిరుమల, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో రానున్న మూడు రోజులు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. స్వామి దర్శనానికి చేరుకున్న భక్తులకు త్వరగా దర్శనం కల్పించేందుకు నిర్ణయించింది. ఈ క్రమంలో విఐపి సిఫార్సు లేఖలను ఆమోదించరాదని ఉన్నతస్థాయి సమావేశంలో నిర్ణయించారు. అలాగే విపత్తు నిర్వహణ ప్రణాళికపై తితిదే అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి ఈవో శ్యామలరావు వర్చువల్ విధానంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. రాగల 36 గంటల్లో భారీ వర్ష సూచనపై సమావేశంలో చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో తితిదే జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీధర్, సీఈ సత్యనారాయణ, ఇతర విభాగాధిపతులు, జిల్లా పోలీసు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా శ్రీవారి ఆలయంలో 16న వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. 15న సిఫార్సు లేఖలు అనుమతించకూడదని, అలాగే భక్తుల భద్రత దృష్ట్యా బ్రేక్ దర్శనాలు రద్దు చేస్తున్నట్లు ఈవో ప్రకటించారు. అధికారులందరూ విపత్తును ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలని ఈవో సూచించారు. 2021లో భారీ కొండ చరియలు విరిగి పడిన ఘటనతో తితిదే 700 పేజీల విపత్తు నిర్వహణ ప్రణాళిక రూపొందించిం దన్నారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఈ ప్రణాళిక మరింత మెరుగు పరచాల్సిన అవసరం ఉందని అధికారులకు చెప్పారు. ఈవో స్థాయిలో విపత్తుల నివారణ ఎగ్జిక్యూటివ్ కమిటీ, అడిషనల్ ఈవో ఆధ్వర్యంలో విపత్తు నిర్వహణ సమన్వయ కమిటీ ఉందన్నారు. అగ్నిమాపక శాఖ, ఆరోగ్య శాఖ, విజిలెన్స్ విభాగం, ఇతర కీలకమైన శాఖల విభాగాధిపతులు తమ సిబ్బందితో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఘాట్ రోడ్లపై ట్రాఫిక్ జామ్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి. విద్యుత్ అంతరాయం ఏర్పడితే జనరేటర్లు నడపడానికి ముందస్తు జాగ్రత్తగా తగినంత డీజిల్ అందుబాటులో ఉంచుకోవాలి. ఐటీ విభాగం వారు భక్తులకు వసతి, దర్శనం, ప్రసాదాల తయారీ కార్యాకలాపాలకు ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలి. విపత్కర పరిస్థితులను ఎదుర్కొనే చర్యల్లో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ అంబులెన్సులను అందుబాటులో పెట్టుకుని అప్రమత్తంగా ఉండాలి. ఇంజనీరింగ్ విభాగం వారు డ్యామ్ గేట్లను పర్యవేక్షించాలి. ట్రాఫిక్ పోలీసులు ఇంజనీరింగ్ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలి. ఏదైనా విపత్కర పరిస్థితి ఎదురైతే వేగంగా స్పందించేందుకు అగ్ని మాపక సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేసుకోవాలి. ప్రజా సంబంధాల విభాగం వాతావరణ సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఎస్వీబీసీ, విరీడియా, తితిదే సోషల్ విరీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తూ భక్తులను అప్రమత్తం చేయాలని అధికారులను ఈవో ఆదేశించారు.



# మానసిక ఒత్తిడితోనే ఇబ్బందులు వస్తాయి

### మీ కోసం కార్యక్రమంలో గ్రామ ప్రజలకు పోలీసుల అవగాహన



**ముస్తాబాద్ అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో ఎస్సై గణేష్ ఆధ్వర్యంలో మీకోసం కార్యక్రమంలో భాగంగా యువతకు గ్రామ ప్రజలకు సైబర్, రోడ్డు ప్రమాదాలు,నేరాలు,సీసీ కెమెరాల ప్రాముఖ్యత అలాగే వివిధ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సి.ఐ మొగిలి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యక్తి హక్కుల ప్రాముఖ్యతను తెలియజేస్తూ కుల సంఘాల పంచాయతీలు ఏ మేరకు ఉండాలనే విషయంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. చట్టపరమైన పరిధి దాటితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పంచాయతీ పేరుతో డబ్బులు వసూలు చేయరాదని పేర్కొన్నారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలిపారు. ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పకుండా ధరించాలని తాగి వాహనాలు నడపకుండా ఉండాలని,చిన్న పిల్లలకు వాహనాలు ఇచ్చినట్లయితే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యత తెలియజేస్తూ ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని నేరాల నియంత్రణలో సీసి కెమెరాలు కీలకమని సూచిస్తూ ప్రజా సమస్యలపై అవగాహన కల్పించారు. మానసిక ఒత్తిడికి లోనయినప్పుడే ఇబ్బందులు వస్తాయని మన సమస్యను మనమే ప్రశాంతమైన ఆలోచనతో పరిష్కారం చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పోలీస్ బృందం తదితరులు పాల్గొన్నారు.



## స్వామివారి నైవేద్యాన్ని ఆపి మంత్రి పూజలు

### మరో వివాదంలో మంత్రి కొండా సురేఖ

**వేములవాడ, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** మంత్రి కొండా సురేఖ వేములవాడ పర్యటనలో అధికారుల అత్యుత్సాహం. సోమవారం ద్వాదశి సందర్భంగా స్వామివారికి మూడు గంటలకు నైవేద్యం సమర్పించాల్సి ఉంటుంది. స్వామి వారి నైవేద్యాన్ని ఆపి మరి మంత్రి కొండా సురేఖకు ప్రత్యేక పూజలు చేయించిన అధికారులు. 30 నిమిషాలు ఆలస్యంగా స్వామివారికి నివేదన సమర్పించిన అర్చకులు. స్వామి వారికి నైవేద్యాన్ని ఆపడం పట్ల మంత్రి, అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న భక్తులు.

## పైడి తల్లికి పట్టువస్త్రాలు సమర్పించిన అశోక గజపతి రాజు



**శ్రీకాకుళం/విజయనగరం, అక్టోబరు14 (నిఘా న్యూస్):** ఏపీలో పైడితల్లి అమ్మవారి తొలేళ్ల సంబరాలు విజయనగరంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా ఆలయ అనువంశిక ధర్మకర్త అశోక్ గజపతిరాజు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకొని పట్టువస్త్రాలు సమర్పించారు. ప్రత్యేక పూజల అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని అమ్మవారిని కోరుకున్నట్లు అశోక్ గజపతిరాజు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే అదితి గజపతిరాజు పూజల్లో పాల్గొన్నారు.

## రికార్డులకు అడ్డాగా ఉప్పల్ స్టేడియం



**ఉప్పల్, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** ఉప్పల్ స్టేడియం రికార్డులకు అడ్డాగా మారిందని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్ రావు అన్నారు. శనివారం బంగ్లాతో మ్యాచ్ లో భాగంగా టీ-20లలో అత్యధిక స్కోరు (297) నమోదు చేసిన గ్రౌండ్ గా ఉప్పల్ పేరు క్రికెట్ చరిత్ర పుస్తకాల్లో నిలవడంపై ఆయన హర్షంవ్యక్తం చేశారు. మ్యాచ్ ను విజయవంతం చేసేందుకుగాను గత పదిరోజులుగా అహర్నిశలు శ్రమించిన హెచ్ సి ఏ కార్యవర్గ సభ్యులు, క్లబ్ సెక్రటరీలు, ఇతరసిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## పంజాబీ డ్రెస్ వేసుకుందని చంపేశాడు



**సైదాబాద్, అక్టోబర్ 14(నిఘా న్యూస్):** హైదరాబాద్ లోనే సరూర్ నగర్ పిఎస్ పరిధిలో సరస్వతీ నగర్ లో వెంకటేష్ అనే వ్యక్తి తన భార్య సోనీ (32) ను హత్య చేసిన విషయం తెలిసిందే. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఏపీ గుంటూరు మండలం కొని జెడుగు గ్రామానికి చెందిన వెంకటేష్, సోనీ దంపతులకు ఇద్దరు కుమారులు. బతుకుదెరువు నిమిత్తం హైదరాబాద్ వచ్చారు. ఇటీవల భార్యను తరచూ వెంకటేష్ అనుమానిస్తున్నాడు. పంజాబీ డ్రెస్ వేసుకోవద్దని చెప్పినా భర్త మాట వినకుండా పంజాబీ డ్రెస్ వేసుకోవడంతో తాగిన మైకంలో ఉన్న వెంకటేష్ తన భార్యని చంపేశాడు.

## హెూమియో ఆసుపత్రిలో ఎక్స్ రే మిషన్ ప్రారంభం



కాలేజి ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. లింగరాజు

**రామంతాపూర్, అక్టోబర్ 14(నిఘా న్యూస్):** ప్రభుత్వ హెూమియోపతి మెడికల్ కళాశాల, ఆసుపత్రిలో ఎక్స్ రే ప్లాంట్లో నూతన పరికరాన్ని హెూమియోపతి మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్, ఆయుష్ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ ఎన్. లింగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ లింగరాజు మాట్లాడుతూ నూతన ఎక్స్ రే మిషన్ ప్రారంభించడం వల్ల ప్రారంభం వల్ల ఇన్ పేషెంట్స్, ఔట్ పేషంట్లకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. పేషెంట్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కాలేజీలోనే అవసరమైన ఎక్స్ రే తీసేందుకు అందుబాటులోకి రావడం శుభదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ సూపరింటెంట్ విజయ, సీనియర్ మెడికల్ ఆఫీసర్ మోహన్ లాల్, సీనియర్ టెక్నీషియన్ సంజీవయ్య, లింగమూర్తి, ఆసుపత్రి డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## బునియాది పురంలో ముగిసిన కబడ్డీ పోటీలు



**పెబ్బేరు, అక్టోబర్14 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండలం బునియాదిపురం గ్రామంలో దసరా పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలు రెండు రోజుల పాటు హెూరాహెూరీగా సాగాయి. బునియాదిపురం యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ పోటీలకు వివిధ గ్రామాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. ఆదివారం రాత్రి జరిగిన ముగింపు పోటీల్లో మొదటి విజేతలకు దాత వనం మల్లేష్ యాదవ్ రూ. 10వేల నగదును అందజేశారు. ద్వితీయ విజేతలకు దాత మాజీ సర్పంచ్ రూ. 6 వేలను, విజేతలకు టీ షర్ట్స్ విజయ్ గౌడ్ అందించారు. ఎంఐఎం పార్టీ మండల అధ్యక్షులు అప్రోచ్ కప్స్ మరియు సేల్స్ అందించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు నరేందర్,వనం తిరుపతయ్య,ఎస్. బాలరాజు యాదవ్,కర్ణాకర్ గౌడ్,రమేష్ యాదవ్,యశ్వంత్,సాయి సాగర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## రెజిమెంటల్ బజార్‌లో...

# అమ్మ వారి విగ్రహం ధ్వంసం



కఠిన చర్యలు తీసుకుంటామన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్



**సికింద్రాబాద్, అక్టోబర్14 (నిఘా న్యూస్):** కంటోన్మెంట్ నియోజక వర్గం పరిధి రేజిమెంటల్ బజార్ కుమ్మరిగూడ ముత్యాలమ్మ దేవాలయంలో గుర్తు తెలియని వ్యక్తులు అమ్మ వారి విగ్రహం ధ్వంసం చేశారు. ఆదివారం అర్ధరాత్రి జరిగిన సంఘటన తెలుసుకున్న పోలీసులు అప్రమత్తం అయ్యారు. సోమవారం ఆయా రాజీకీయ పార్టీల నాయకులు ప్రజా ప్రతినిధులు సంఘటనా స్థలానికి వచ్చారు. దీనిపై ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి పనులకు పాల్పడాలంటే భయపడే విధంగా శిక్ష వేయాలని పోలీసులకు సూచించారు. తన సొంత నిధులతో విగ్రహన్ని పునర్ నిర్మిస్తానని తెలియజేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, పలు హిందూ సంఘాల నాయకుల సంఘటన స్థలానికి వచ్చారు. పరిస్థులను పరిశీలించారు. దుండగులను పట్టుకొని చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

## విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను శిక్షించరా..?

- విగ్రహాన్ని పునర్నిర్మించడం పట్ల హర్షం వ్యక్తపరిచిన డిబిఎఫ్
- మహనీయుల విగ్రహాలకు రక్షణ కల్పించాలి
- డిబిఎఫ్ ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్



**వరంగల్, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** దేశాయిపేట గ్రామంలో మహాత్మా జ్యోతి రావ్ పూలే విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం జరిగింది. అదే స్థలంలో పూలే విగ్రహాన్ని జిల్లా పోలీస్ యంత్రాంగం పునర్నిర్మాణం చేయడం దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) హర్షిస్తుందని, నిర్మాణం సరే, మరి దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. సోమవారం దేశాయిపేట గ్రామంలో పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ ఈ దేశంలో అట్టడుగు జాతులైన ఎస్సీ, ఎస్టీ బిసి వర్గాలకు విద్యను అంకురార్పణ చేసిన పుణ్య దంపతులు మహాత్మా జ్యోతి రావ్ ,సావిత్రీ బాయి పూలే అన్నారు. దేశంలో ఉన్న నిమ్న జాతి వర్గాలకు చదువు నేర్పించి చదువుల తల్లి సావిత్రి బాయి పూలేగా,భారత దేశ తొలి ఉపాధ్యాయు రాలుగా పేరొందారన్నారు. వారి త్యాగం వెలకట్టలేని దన్నారు. పూలేలాంటి మహనీయుని విగ్రహాన్ని ధ్వంసం చేయడం సిగ్గు చేటన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలను ధ్వంసం చేస్తున్న దండగులైన మానవ మృగాలను గుర్తించి కఠినంగా శిక్షించి, మహనీయుల విగ్రహాలకు రక్షణ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, పోలీస్ యాత్రంగాన్ని కోరారు. ఇలాంటి ఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

## ప్రొఫెసర్ సాయిబాబాకు నివాళులర్పించిన కేటీఆర్



**మౌలాలి, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** భారతీయ పండితుడు, రచయిత, మానవ హక్కుల నేత , డిల్లీ యునివర్సిటీ ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా మరణ వార్త తెలియడంతో మౌలాలిలోని శ్రీనివాస హైట్స్ లో వారి నివాసానికి వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాల వేసి, నివాళులర్పించిన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, కాలేరు వెంకటేష్, మాజీ పార్లమెంట్ సభ్యులు బాల్క సుమన్, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ తదితరులు నివాళులర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడారు.

## నేటి నుంచి... మూసీ కూల్చివేతలు షురూ



**మలక్‌పేట, అక్టోబర్ 14 (నిఘా న్యూస్):** మూసీ నది పరివాహక ప్రాంతాల్లో కూల్చివేతలను మంగళవారం నుంచి పునఃప్రారంభించేందుకు అధికారులు సిద్ధమయ్యారు. మూసీ రివర్ బెడ్లో 2,116 ఇళ్లు నిర్మించినట్లు అధికారులు గుర్తించారు. కాగా కూల్చివేతల పున:ప్రారంభం నేపథ్యంలో మూసీ పరివాహక ప్రాంతాల్లోని 100మందికి పైగా ఇళ్ల యజమానులు తమ ఇళ్లకు ఫ్లెక్సీలు వేలాడదీశారు. తమ ఇళ్లను కూల్చివేయవద్దని హైకోర్టు స్టే ఆర్డర్ ఇచ్చిందని అందులో పేర్కొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com